# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 14 సంచిక : 353 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 12-12-2025 పేజీలు : 12 వెల రూ.3/


ఓటుచోరీ గురించి మాట్లాడమంటే

## అమిత్ షా ఒత్తిడికి లోనయ్యారు : రాహుల్

ఎన్నికల సంస్కరణల పై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని.. అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు రాహుల్.

2



## ఇండిగో బంపర్ ఆఫర్

- ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్

వివరాలు 2



- రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు
- అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం
- గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి
- 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ
- క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు 3057 మందికి క్వాంటం
- అప్లికేషన్స్‌లో శిక్షణ

కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో

# సమగ్ర నీటి నిర్వహణ

**అమరావతి, డిసెంబర్ 11**

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి తెలిపారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా 506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో ఇ 3 రోడ్డు విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి

మిగతా 2

మెస్సీ ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి

## సంబంధం లేదు



- సీఎం రేవంత్ రెడ్డి
- మెస్సీ హైదరాబాద్ పర్యటన ప్రైవేట్ కార్యక్రమం అని రేవంత్ వెల్లడి
- ఈవెంట్‌కు హాజరు కావాలని రాహుల్, ప్రియాంకలకు ఆహ్వానం
- ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ మ్యాచ్

వివరాలు 2



## ఆల్ టైమ్ రికార్డ్...

- మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో దూసుకుపోతున్న ధాన్యం కొనుగోళ్లు
- డిసెంబర్ 10న ఏకంగా 1,46,607 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- డిసెంబర్ 11 నాటికి 20,64,673 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 15 రోజుల్లోనే ఎఫ్ సీఐ కి 1,71,651 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్డ్ రైస్ సరఫరా

2 లో

## పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్



- జంట హత్యల కేసులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు
- మాచర్ల కోర్టులో హాజరుకావడంతో 14 రోజుల రిమాండ్
- ముందస్తు బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన సుప్రీంకోర్టు

2



## ముగిసిన తొలివిడత పంచాయతీ పోలింగ్

భారీగా తరలి వచ్చి ఓటేసిన గ్రామీణం

**హైదరాబాద్,డిసెంబర్11**

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అయ్యింది. రాత్రి వరకు పోలింగ్ ఫలితాలు ప్రకటించి.. ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు. తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 12,960 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్

మిగతా 2

## కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

**హైదరాబాద్,డిసెంబర్11**

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నాంపల్లిలోని ప్రత్యేకకోర్టు గురువారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై ఈ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అనంతరం ఈ కేసు విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరి 5వ తేదీకి నాంపల్లి ప్రత్యేక కోర్టు వాయిదా వేసింది.



స్థానిక భక్తులకు ఈ-డిప్ విధానంలో

## వైకుంఠ ద్వార దర్శనం

టీటీడీ ప్రకటన

- డిసెంబర్ 27 నుంచి 29 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ
- జనవరి 6, 7, 8 తేదీల కోసం రోజుకు 5,000 టోకెన్ల కేటాయింపు
- తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి వాసులకు ప్రత్యేక కోటా
- డిసెంబర్ 31న లాటరీ పద్ధతిలో టోకెన్ల కేటాయింపు

2 లో



# ఓటుచోరీ గురించి మాట్లాడమంటే అమిత్ షా ఒత్తిడికి లోనయ్యారు: రాహుల్

ఎన్నికల సంస్కరణల పై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని.. అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు రాహుల్.'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట లో చర్చకు తీసుకురావాలని ఆయన(అమిత్ షా)కు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు.అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పాయి. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి.కాగా, ఈ చర్చ సందర్భంగా.. అమిత్ షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ చేస్తున్న ఆరోపణల్ని కొట్టిపారేశారాయన. కాంగ్రెస్ పార్టీయే ఓటు చోరీకి పాల్పడిందని, నాయకత్వ లోపమే ఆ పార్టీ ఎన్నికల్లో పరాజయం చెందడానికి కారణమని షా విమర్శించారు.

# ఇండిగో బంపర్ ఆఫర్

న్యూఢిల్లీ,డిసెంబర్11(ఆర్ఎన్ఎ): కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టు(ంతిసూనీసబి)ల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(ఆఉఅం) మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన్గ ÷÷-లట్లైలో ప్రయాణించేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

# మెస్సీ ఈవెంట్ కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు

దిల్లీ

ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న సందర్భంగా ఆయన పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మెస్సీ పర్యటనను ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తోందని, ప్రభుత్వం కేవలం అవసరమైన సహకారం మాత్రమే అందిస్తోందని ఆయన తెలిపారు.అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు నగరానికి వస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి తాను కూడా ఒక అతిథిగా మాత్రమే హాజరవుతున్నానని చెప్పారు. ఈ ఈవెంట్‌కు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. దిల్లీలో కలిసిన ప్రముఖులను కూడా ఈ కార్యక్రమానికి రావాలని కోరినట్లు తెలిపారు.'మెస్సీ గోట్ ఇండియా టూర్'లో భాగంగా ఈ నెల 13న మెస్సీ హైదరాబాద్ రానున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆయన పాల్గొంటారు. ఈ మ్యాచ్‌లో మెస్సీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ క్రీడాకారులు కూడా రెండు జట్లుగా విడిపోయి ఆడనున్నారు. మెస్సీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ముగిసిన తొలివిడత పంచాయతీ పోలింగ్

**మొదటిపేజీ తరువాయి**

పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఇకపోతే పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూలలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఇక మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోటీ చేస్తుండగా.. 12, 960 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే, ఒక గ్రామ పంచాయతీ, పది వార్డుల్లో ఎన్నికలను నిలిపివేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. 56,19,430 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 27,41,070, మహిళలు 28,78,159, ఇతరులు 201 మంది ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారుల ను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్టు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగించిట్టు చెప్పారు.

# ఆల్ టైమ్ రికార్డ్...

ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం కొనుగోళ్లు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ (%ఖమీ% 2025-26) సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. కేవలం ఒక్కరోజే, అంటే డిసెంబర్ 10న, ఏకంగా 1,46,607 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి పౌరసరఫరాల శాఖ ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది.డిసెంబర్ 11 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 3,24,296 మంది రైతుల నుంచి మొత్తం 20,64,673 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందుకు గాను రైతులకు ఇప్పటివరకు రూ.4,609.89 కోట్లను చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమైన కేవలం 15 రోజుల్లోనే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు 1,71,651 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్డ్ రైస్ (%జవీ=%) బియ్యాన్ని పంపడం ఒక చారిత్రక రికార్డుగా పౌరసరఫరాల శాఖ పేర్కొంది.ఇటీవల కురిసిన వర్షాలు, దిత్వా తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టింది. ముఖ్యంగా కృష్ణా జిల్లాలోని 106 రైస్ మిల్లులకు ఇతర జిల్లాల నుంచి ధాన్యం తరలించేందుకు ప్రత్యేక అనుమతులు జారీ చేసింది. కొనుగోలు, రవాణా ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 32,000 లారీలు, ట్రాక్టర్లు, ప్రత్యేక రైళ్లను వినియోగిస్తున్నారు.రైతులకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పారదర్శక విధానాలతో కొనుగోళ్లు జరుపుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మిల్లర్లపై కఠిన నిఘా ఉంచి, రోజువారీ సమీక్షలతో ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని, రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

**మొదటిపేజీ తరువాయి**

డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు.చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను చైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్ధసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రొడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభిం చాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్ధసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిన బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రూ.5445 కోట్ల అంచనా బడ్జెట్‌తో పీఎం సూర్యఘర్ ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ఢూష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారన్నారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగాన్ని సీఎం ఆదేశించారని తెలిపారు. 22 ఏ , మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని.. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ , క్లౌడ్‌లో సేవ్ చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్ధసారథి పేర్కొన్నారు.

# పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్

జంట హత్యల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి మాచర్ల కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారిద్దరూ గురువారం మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట లొంగిపోయారు. విచారణ అనంతరం న్యాయమూర్తి వారికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితులను నెల్లూరు జిల్లా జైలుకు తరలించనున్నారు.ఈ ఏడాది మే 24న మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో టీడీపీ నేతలు జవ్విశెట్టి వెంకటేశ్వరరావు, జవ్విశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో పోలీసులు పిన్నెల్లి సోదరులను ఏ6, ఏ7 నిందితులుగా చేర్చారు.అరెస్టు నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి సోదరులు తొలుత హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించగా పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా వారికి చుక్కెదురైంది. వారి పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం, రెండు వారాల్లోగా సంబంధిత కోర్టులో లొంగిపోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ గడువు ముగుస్తుండటంతో వారు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు షాక్.. రేపే లొంగిపోవాలని ఆదేశం!

**ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ**

**రేపు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బేషరతుగా లొంగిపోవాలని ఆదేశం**

**ప్రభాకర్ రావును శారీరకంగా హింసించవద్దని దర్యాప్తు బృందానికి సూచన**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తెలంగాణ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారుల ఎదుట శుక్రవారం బేషరతుగా లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసుకు సంబంధించి దర్యాప్తునకు ప్రభాకర్ రావు ఏమాత్రం సహకరించడం లేదని, ఆయనకు గతంలో మంజూరు చేసిన మధ్యంతర అరెస్ట్ ఉపశమనాన్ని ఎత్తివేయాలని కోరుతూ సిట్ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేసులో కీలకమైన ఐఫోన్‌కు సంబంధించిన క్లౌడ్ ఖాతాల పాస్‌వర్డ్‌లను ఆయన రీసెట్ చేసి, సమాచారం ఇవ్వడం లేదని తమ పిటిషన్‌లో ఆరోపించారు.సిట్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, విచారణ సందర్భంగా ప్రభాకర్ రావును శారీరకంగా హింసించవద్దని దర్యాప్తు బృందానికి ప్రత్యేకంగా సూచించింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో ప్రభాకర్ రావు చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకున్నట్లయింది.

## లోయలో పడ్డ ట్రక్కు.. 22 మంది కార్మికులు మృతి

దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అతి వేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అనుభవం లేకుండా క్లీనర్లు వాహనాలు నడపడం ఇలా ఎన్నో కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో - చైనా సరిహద్దు వెంబడి ఉన్న హుయులియాంగ్ - చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సాంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళ్తున్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 22 మంది కూలీలు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు.వాస్తవానికి ఈ ఘటన సోమవారం అంటే మూడు రోజుల క్రితం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ఓ కార్మికుడు గాయాలతో బయటపడి పట్టణానికి చేరుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం వల్లనే ఈ విషాద ఘటన గురించి పోలీసులకు తెలిసింది. గాయపడ్డ ఆ కార్మికుడి మెరుగైన చికిత్స కోసం అస్సాంకు తరలించారు. ప్రమాద ఘటన గురించి అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కొజిన్ ధృవీకరించారు.ఈ ప్రమాదంపై మాట్లాడుతూ.. ఈ ఘటన అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి దాదాపు 10 వేల అడుగుల ఎత్తులో ఉందన్నారు. ఇప్పటి వరకు 17 మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మిలో కొజిన్ వెల్లడించారు.

# మీరు చేయాల్సిన పనులు నాకే చెబితే ఎలా?

**మంత్రులతో సీఎం చంద్రబాబు వ్యాఖ్య**

**కేబినేట్‌కు మంత్రుల ఆసల్యంపై ఆగ్రహం**

అమరావతి,డిసెంబర్11

ఏపీ కేబినెట్ సమావేలో పలు కీలక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం పలు అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాలో సమీక్షించాలని ఇంచార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. మంత్రులు పరిష్కరించాల్సిన పనులను తమ దృష్టికి తీసుకొస్తే ఎలా అని సీఎం ప్రశ్నించారు. ఇక చేనేతలకు ఉచిత విద్యుత్ అంశాన్ని ఆర్థిక శాఖ పెండింగ్‌లో ఉంచడంపై పలువురు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సూర్యఘర్‌తో అనుసంధానం చేశారని మంత్రులు చెప్పారు. అయితే సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చూడాలని... దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించని లబ్దిదారుల పట్టాలు రద్దు చేయాలని పలువురు మంత్రులు కోరారు. చాలా ప్రాంతాల్లో ఇల్లు నిర్మించకుండా వృధాగా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే లబ్దిదారుల పేరిట స్థలాలు రిజిస్టర్ అయి ఉన్నాయని మరికొంతమంది మంత్రులు చెప్పారు. పట్టాలు రద్దు చేయడం సాధ్యం కాదని సీఎం దృష్టికి మంత్రి అచ్చెన్నాయుడు తీసుకెళ్లగా.. ఇది నిజమేనని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తెలిపారు. దీనిపై మంత్రులు కూర్చొని ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. లబ్దిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లు నిర్మిస్తారా? లేదా? అనేది తెలుసు కోవాలన్నారు. ఒకవేళ ఇల్లు కట్టుకోకపోతే కొత్త లబ్దిదారులకు మూడు సెంట్లు ఇవ్వాలని గతంలో చెప్పిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. అలాగే రెవెన్యూ సమస్యలన్నీ కూడా ఏడాదిలోగా పరిష్కరించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి సాయి ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అయితే, కేబినెట్ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన నలుగురు మంత్రులపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. మంత్రివర్గ సమావేశానికి ఆలస్యంగా వస్తే ఎలా అని ప్రశ్నించారు. కనీసం సరైన క్రమశిక్షణ పాటించాలి కదా అని మందలించారు. మంత్రి మండలి సమావేశం ఉదయం 10:30 గంటలకు అని ముందే తెలుసు కదా అని నిలదీశారు. ఈ సమావేశానికి తగ్గినట్లుగా మంత్రులు ఎందుకు ప్లాన్ చేసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సారి నుంచి కేబినెట్ భేటీకి ఆలస్యంగా వస్తే సహించేది లేదని మంత్రులకు వార్నింగ్ ఇచ్చారు.

# స్థానిక భక్తులకు ఈ-డిప్ విధానంలో వైకుంఠ ద్వార దర్శనం... టీటీడీ ప్రకటన

తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం ఎదురుచూస్తున్న తిరుపతి, తిరుమల స్థానిక భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుభవార్త చెప్పింది. స్థానికుల కోసం ప్రత్యేక కోటా కింద ఈ-డిప్ (ఎలక్ట్రానిక్ డిప్) విధానంలో దర్శన టోకెన్లను జారీ చేయనున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 6, 7, 8 తేదీల్లో వైకుంఠ ద్వార దర్శనం కోసం రోజుకు 5,000 చొప్పున టోకెన్లు కేటాయించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ టోకెన్ల కోసం డిసెంబర్ 27వ తేదీ ఉదయం 10 గంటల నుంచి డిసెంబర్ 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్టర్ చేసుకున్న భక్తులకు డిసెంబర్ 31వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు లాటరీ పద్ధతిలో టోకెన్లను కేటాయిస్తారు.కేటాయించిన 5,000 టోకెన్లలో తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి ప్రాంతాల స్థానికులకు 4,500, తిరుమలలో నివసించే స్థానిక భక్తులకు 500 టోకెన్లు రిజర్వ్ చేశారు. భక్తులు టీటీడీ అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్ లేదా వాట్సాప్ ద్వారా 1o3 విధానంలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని స్థానిక భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని టీటీడీ కోరింది.

## నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

న్యూఢిల్లీ,డిసెంబర్11

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు గురువారంతో ముగిసింది. తమిళనాడు, గుజరాత్‌లలో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ సర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 'సర్' గడువును పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. రెండో దశ కింద మొత్తం 12 రాష్ట్రాల్లో, యూటీల్లో 'సర్' పక్రియ చేపట్టింది ఈసీ. అందులో భాగంగా డిసెంబర్ 11లోగా పూర్తి చేయాలని నిర్ణయించింది. గోవా, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్‌లలో ఈ గడువు ముగిసింది. ఈ నాలుగు రాష్ట్రాల ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16 ప్రచురించనున్నట్టు ఈసీ తెలిపింది. 2026లో పశ్చిమ్ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో.. 'సర్' గడువు పొడిగిస్తారని అంతా భావించారు. కానీ, ఈసీ ఆ అవకాశం లేకుండా చేసింది. తాజా పొడిగింపునకు ముందు ఈసీ కేరళ షెడ్యూల్‌ను సవరించింది. డిసెంబర్ 18 వరకూ గడువు నిర్దేశిరచింది. ఈనెల 23న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామని పేర్కొంది.

# కర్నూలులో ఇద్దరు కరుడుగట్టిన నేరస్తులపై జిల్లా బహిష్కరణ వేటు






**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, వరుస నేరాలకు పాల్పడుతున్న ఇద్దరు కరుడుగట్టిన నేరస్తులను జిల్లా నుండి బహిష్కరిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంచలన నిర్ణయం తీసుకున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సిఫార్సుల మేరకు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి షరీన్ నగర్‌కు చెందిన కిరాయి హంతకుడు వడ్డే రామాంజనేయులు అలియాస్ వడ్డే అంజి (షీట్ నం.1)పై జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 17కు పైగా కేసులు నమోదయ్యాయి. వీటిలో హత్యలు, దోపిడీలు, హత్యాయత్నాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఉన్నాయి. అలాగే, మరో నేరస్తుడు పఠాన్ ఇమ్రాన్ ఖాన్ (సస్పెక్ట్ షీట్ నం. 216)పై కూడా సుమారు 19 క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిద్దరూ 2022లో పీడీ యాక్ట్ కింద కడప సెంట్రల్ జైలుకు వెళ్లొచ్చినా వారి ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదు. జైలు నుండి విడుదలయ్యాక కూడా తిరిగి నేరాలకు పాల్పడుతుండటంతో, ఎస్పీ విక్రాంత్ పాటిల్ వీరి నేర చరిత్రను కలెక్టర్‌కు నివేదించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, సదరు ఇద్దరు వ్యక్తులను జిల్లా నుండి బహిష్కరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

**రౌడీయిజం చేస్తే కఠిన చర్యలు: ఎస్పీ**

జిల్లాలో ఎవరైనా రౌడీయిజానికి పాల్పడుతూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడంతో పాటు జిల్లా బహిష్కరణ తప్పదని స్పష్టం చేశారు. మరికొందరి నేర చరిత్ర కూడా పరిశీలనలో ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ప్రశాంతంగా జీవించాలని ఆయన సూచించారు.

# ఉత్తమ ఫలితాలు లక్ష్యం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 11 :** 2026 లో జరిగే పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలన్న లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను అప్రమత్తం చేస్తున్నారు. ఈ చర్యలలో భాగంగా గురువారం బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం 8:20కే ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. లెక్కల సబ్జెక్టు కు సంబంధించి స్టడీ అవర్ ను ఆయన పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థుల తో పాటు మిగతా తరగతులకు సంబంధించి కూడా పాఠశాలలో బోధన చేస్తున్న ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు. సి డి గ్రేడ్లలో ఉన్న పిల్లలను గుర్తించి వారు ఏ బి గ్రేడ్లకు వచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్కూల్ డేస్ తో పాటు సెలవు దినాల్లో కూడా ఉపాధ్యాయులు క్లాసులు నిర్వహించాలని సూచించారు. సెలవు దినాలలో కూడా ఉపాధ్యాయులు ఇప్పటికే క్లాసులు నిర్వహిస్తూ ఉన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా చదువుపై ఇష్టపడి చదివితే కచ్చితంగా ఉత్తమ ఫలితాలను సాధించే అవకాశం ఉందని ఉపాధ్యాయులు ఆ దిశగా ప్రయత్నాలు చేసి ఫలితాల విషయంలో కృషి చేయాలని డిఇఓ జనార్ధన్ రెడ్డి సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి డిఇఓ తో ఫోన్లో మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చక్కని బోధన చేస్తున్నారని డిఇఓ ప్రశంసించారు.

**ఆదర్శ పాఠశాలలో డిప్యూటీ డీఈవో**

బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాలను డిప్యూటీ డిఈవో శంకర్ ప్రసాద్ సందర్శించారు. ఈనెల ఆరవ తేదీ నుండి ప్రారంభమైన పదవ తరగతి వందరోజుల యాక్షన్ ప్లాన్ గురించి ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి సిలబస్ పూర్తి అయిందా లేదా అన్న విషయాలపై చర్చించారు. ప్రతిరోజు స్లిప్ టెస్టులను పెడుతున్నారా?లేదా? అని వాకబు చేశారు. ప్రతిరోజు నిర్వహించే స్లిప్ టెస్టుల మార్కులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. 100% ఫలితాలు సాధించడానికి విద్యార్థులను ఏబిసిడి గ్రేడ్లుగా విభజించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కూడా సూచించారు. డిప్యూటీ డి ఈవో సందర్శనలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదూర్ రఫీ ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

# మిడ్తూరు,బ్రాహ్మణకోట్కూరు, నందికొట్కూరు టౌన్ పోలీసు స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ నేడు ఆత్మకూరు సబ్ డివిజన్ నందికొట్కూరు రూరల్ సర్కిల్ పరిధిలోని మిడ్తూరు, బ్రాహ్మణకోట్కూరు మరియు నందికొట్కూరు టౌన్ పోలీసు స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, కేసు రికార్డులు, ప్రజా సంబంధాలు, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు ,లాకప్ గదులు పరిశీలించి పరిశుభ్రంగా ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదిదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశిస్తూ పోలీసుల పనితీరుపై అరా తీశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో విని, ముఖ్యంగా వృద్ధులు, నిరుపేదలు, మహిళలు వంటి బలహీన వర్గాల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు.పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా విచారించి పరిష్కరించాలని,ముఖ్యంగా గ్రేవ్ మరియు ప్రాపర్టీ కేసులు ఛేదించడం దర్యాప్తు వేగవంతం చేయాలని సూచిస్తూ వివిద రికార్డులను పరిశీలించారు.స్టేషన్ రికార్డులు, సి సి టి ఎన్ ఎస్ లో రోజువారీగా పూర్తి చేయాలని ఆదేశించారు. అత్యవసర సంఘటనలపై త్వరితగతిన స్పందించేలా ఎస్ హెచ్ ఓ లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో బాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని మరియు మోటారు వాహన చట్టాన్ని అమలుచేయాలని డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి ఉంచి తనిఖీలు చేపట్టాల న్నారు. నేర నియంత్రణ, చట్ట వ్యతిరేకమైన వాటి అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణతో పాటు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, చెడునడత వ్యక్తులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు.




శాంతిభద్రతల పరిరక్షణ మరియు మహిళలు చిన్నపిల్లల భద్రతపై ప్రత్యేక ప్రణాళికతో ఎలాంటి పక్షపాతం లేకుండా నేర నియంత్రణ నిక్కచ్చిగా అమలుచేయడం జరుగుతుందన్నారు. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లు,వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, బీట్ డ్యూటీలలో పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది.

# ఓర్వకల్ మండలం ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతుల బోరుబావులకు 4 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

**నష్టపరిహారం రాక మిగిలిపోయిన రైతులందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి**
**భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బి నాగన్న డిమాండ్**

**పల్లె వెలుగు ఓర్వకల్లు రిపోర్టర్:**



ఓర్వకల్ మండలం మీది వేముల గ్రామ రైతులతో కలిసి భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు బోరుబావులకు అతి తక్కువ నష్టపరిహారం 20 వేలు మొదలుకొని 1లక్ష 20 వేల దాకా ప్రతిపాదనలు పంపారని ఇది రైతులకు అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు గత అనేక సంవత్సరాలుగా వారి పెద్దల కాలం నాటి నుండి బోరుబావులు తొవ్వుకొని రెండు పంటలు పండిస్తూ జీవనం కొనసాగిస్తున్నారని వారికి ఈ భూములు పోతే వారి జీవనాధారమే కోల్పోతారని అలాంటి వెనకబడిన దళిత ఇతర రైతులకు తక్కువ నష్టపరిహారం ప్రతిపాదనలు పంపడం సరైన పద్ధతి కాదని విమర్శించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బోరుబావులకు ఒక్కో రైతుకు కనీసం 4 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఇంకా మిగిలిపోయిన రైతుల భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీవో గారు స్పందించి మీరు ఇచ్చిన అర్జీలపై విచారిస్తానని రైతులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ గ్రామ నాయకులు రవికుమార్ ఎల్లయ్య స్వాములు దస్తగిరి అయ్యన్న సుబ్బమ్మ నారాయణ రైతులు పాల్గొన్నారు.

# కొండలు, గుట్టలు, చెరువులు నావే అంటున్న అక్రమార్కుడు



- అనువంశికం అంటూ చెరువులోని 13 ఎకరాలు ఆక్రమించిన వైనం!
- 72 సర్వే నెంబర్ ను 73 గా మార్పించుకున్న రెవిన్యూ మాస్టర్ మైండ్
- నష్ట పరిహారం కోసం పైళ్లు పట్టుకుని ఈనాటికీ తిరుగుతున్న నిజమైన లబ్ధిదారులు
- అక్రమార్కుల పట్ల ఏటీఎంలుగా మారిన గ్రీన్ ఫీల్డ్ హైవే భూములు
- ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

**పోరుమామిళ్ల, డిసెంబర్ 11 : ( పల్లె వెలుగు)**

బెంగళూరు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూముల పరిహారం అక్రమార్కుల పాలిట ఏటీఎం అయింది. అందిన కాడికి ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారు. భూములు కోల్పోయిన నిజమైన లబ్ధిదారులు నష్టపరిహారం కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ ఫైళ్లు పట్టుకొని తిరుగుతుంటే అక్రమార్కులు మాత్రం కొండలను, గుట్టలను చూపిస్తూ అందులో టేకు చెట్లు ఉన్నాయి బోరు బావులు ఉన్నాయి, ఫెన్సింగులు ఉన్నాయి, మోటర్లు ఉన్నాయంటూ దొంగ రికార్డులు తయారుచేసి అవార్డు రూపంలో అందిన కాడికి దొబ్బేస్తున్నారు. ప్రభుత్వ సొమ్మును అప్పనంగా కాజేచేస్తున్నారని పోరుమామిళ్ల మండలం చెన్నా రెడ్డిపేట గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెన్నారెడ్డిపేట రెవెన్యూ పొలంలో అక్రమాలు కోకొల్లలు అని, 50 శాతం మంది రైతులకు ఇప్పటికీ కూడా కాన్సంసేషన్ అందలేదని, నకిలీలు, అక్రమార్కులు ఒక్కొక్కరు రెండు మూడు సార్లు నష్ట పరిహారం కింద ప్రభుత్వ సొమ్మును కాజేశారని అంటున్నారు. తిమ్మారెడ్డి నరసింహారెడ్డి అనే వ్యక్తి సిపారసు చేస్తేనే, అతని ద్వారా లక్షల్లో లంచాలు ఇస్తేనే రెవిన్యూలో నష్టపరిహారానికి సంబంధించిన ఫైళ్లు కదులుతాయని అంటున్నారు. లంచాలు ఇవ్వలేకపోతే భూములు వదులుకోమని నరసింహారెడ్డి అంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. నరసింహారెడ్డిని తహసీల్దార్ బ్రోకర్ గా పెట్టుకున్నాడని గ్రామస్తులు బహిరంగంగా చెబుతున్నారు. తహసీల్దార్ కు బ్రోకర్ గా



వ్యవహరించడమే కాకుండా తను కూడా దొరికిన కాడికి ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు, చెరువులు ఆక్రమించుకున్నా డని చెబుతున్నారు. చెన్నారెడ్డిపేట గ్రామ రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 72 కొండ ప్రాంతం, ఆర్ఎస్సి ప్రకారం 146 ఎకరాల కొండ, ఈ కొండను ఇదే గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి నరసింహారెడ్డి అనే వ్యక్తి తన అర్థ బలం, అంగ బలంతో ఏకంగా 72 సర్వే నెంబర్ ను 73 కు క్రియేట్ చేసి 40 లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్మును డ్రా చేయడం జరిగింది. దీని మీద అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి హైకోర్టులో పిల్ వేసినట్లు సమాచారం. నరసింహారెడ్డి లాంటి అక్రమార్కులకు సులభంగా డబ్బులు పడుతున్నాయని, నిజమైన రైతులకు 50 శాతం వరకు ఈనాటికి కూడా డబ్బులు పడలేదని గ్రామస్తులు వాపోతున్నారు. నరసింహారెడ్డి అనే వ్యక్తి రెవెన్యూలో ఆరితేరాడని, మాస్టర్ మైండ్ అని, గతంలో ఇదే గ్రామం నుంచి వెళ్లే తెలుగుగంగ కాలువలో అసాంతం నాకేశాడని, ఆ అనుభవం ఈరోజు గ్రీన్ ఫీల్డ్ భూముల విషయంలో పనిచేస్తోందని, తిమ్మారెడ్డి నరసింహారెడ్డికి రెవెన్యూ అధికారులు అడుగడుగునా హారతులు పడుతూ దోచుకునేందుకు సహాయపడుతున్నారని ఆరోపణలు మస్తుగా వినిపిస్తున్నాయి. తిమ్మారెడ్డి నరసింహారెడ్డి సర్వే నెంబర్ 71 2%ణ%2 17 సెంట్లకు గాను 13 లక్షల 97 వేల రూపాయలు నష్ట పరిహారం కింద ప్రభుత్వ సొమ్ము తీసుకు న్నారని, ఇందులో టేకు చెట్లు ఉన్నట్లు దొంగ రికార్డులు వ్రాయిం చారని, దాన్ని పోరుమా మిళ్ల తహసీల్దార్ గుడ్డిగా నమ్మి ఎలా సహకరిస్తారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సొమ్మే కదా అందరం కలిసి దోచుకుని దాచుకుందాం అనే పద్ధతిలో ప్రవర్తించడం సరికాదని గ్రామస్తులు నిలదీస్తున్నారు. సర్వే నంబర్ 72లో 146 ఎకరాలు, మొత్తం కొండ పోరంబోకు, గ్రీన్ ఫీల్డ్ హైవేలో భాగంగా ఆ కొండకు ఇప్పుడు టన్నెల్ వేస్తున్నారు, ఈ కొండ నాది నాకు పట్టా ఉందని తిమ్మారెడ్డి నరసింహారెడ్డి చెప్తున్నారు. దీనికి రెవెన్యూ అధికారులు సహకరించి రికార్డులు రాసి నష్టపరిహారం పడేలా చేశారు, ఇదెక్కడి చోద్యమో ఇదెక్కడి విద్దూరమో ప్రజలకు అర్థం కాని పరిస్థితి. సర్వే నెంబర్ 56 చెన్నారెడ్డిపేట చెరువును కూడా తిమ్మారెడ్డి నరసింహారెడ్డి తన పేరు మీద తన భార్య పేరు మీద 13.18 ఎకరాలు ఆన్లైన్ చేయించుకున్నట్లు సమాచారం. ఈ చెరువును ఏకంగా అనువంశికం అని ఆన్లైన్ చేసుకున్నాడు. ఈ నరసింహారెడ్డి ఆక్రమణలపైన, ప్రభుత్వ సొమ్మును అప్పనంగా కాజేసిన వైనం పట్ల నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దృష్టి సారించాలని, అప్పుడే న్యాయం జరుగుతుందని చెన్నారెడ్డిపేట గ్రామస్తులు కోరుతున్నారు. నరసింహారెడ్డి పైన, ఆయనకు సహకరించిన అధికారులపైన పారదర్శకంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. ఇప్పటికే కలెక్టర్ దృష్టికిపోగా సీరియస్ అయినట్లు, ఆర్డీఓ చంద్రమోహన్ ను పూర్తి నివేదిక కోరినట్లు తెలుస్తోంది. అయితే నరసింహారెడ్డిని పెంచి పోషించే వారిని విచారణాధికారులుగా నియమిస్తే బాదితులకు న్యాయం జరుగదని, కలెక్టర్ ఒక ప్రత్యేకాధికారిని నియమించి, ప్రత్యేక కమిటీ వేయాలని ప్రజలు కోరుతున్నారు. (తిమ్మారెడ్డి నరసింహారెడ్డి ఆక్రమించిన మరికొన్ని సర్వే నంబర్ల వివరాలు త్వరలో...)

## రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామిని సత్కరించిన నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం సందర్శించిన సందర్భంగా సంఘం తరఫున గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం నారాయణ స్వామిని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటించారని, వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి కొనసాగిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దివ్యాంగుల పెన్షన్ 3000 నుండి దేశంలో మరెక్కడ లేని విధంగా 6000 కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని నారాయణస్వామి అన్నారు. డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా కు కలిపి దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం కర్నూలులో కొనసాగుతుందని, నంద్యాల జిల్లాకు దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేసి అధికారులను నియమించినట్లయితే జిల్లాలోని దివ్యాంగులకు అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి అవకాశం మెరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య లతో పాటు, సంఘం కార్యదర్శి రామలింగం, కార్యవర్గ సభ్యుడు రంగ స్వామి, కార్యాలయ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

## స్వామిత్వ పై అపోహలు వద్దు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 11 :** స్వామిత్వ పథకం ద్వారా పంచాయతీ సిబ్బంది ఇండ్లకు సంబంధించి చేస్తున్న సర్వేలపై ప్రజలు ఎలాంటి అపోహ పడవద్దని బండి ఆత్మకూరు డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం పేర్కొన్నారు. గురువారం పెద్దదేవలాపురం,సంత జుటూరు, ఈర్నపాడు, కడమల కాలువ గ్రామ సచివాలయాలను డిప్యూటీ ఎంపీడీవో సందర్శించారు. స్వామిత్వ సర్వే కి సంబంధించి సర్వే నిర్వహించిన తర్వాత రిజిస్టర్ డాక్యుమెంట్లను ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకు సంబంధించి 9(2) సెక్షన్ ప్రకారము ఇంటి యజమానులకు నోటీసులను పంపిణీ చేయాలని కార్యదర్శులకు సూచించారు. స్వామిత్వ సర్వేకు సంబంధించి ఏదేని అభ్యంతరాలు ఉంటే యజమానులు నోటీసు అందుకున్న 21 రోజులలోగా పునర్ విచారణ అధికారికి ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు డిసెంబర్ 31 నాటికి ఇంటి పన్ను వసూళ్లను 50% వరకు వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం సూచించారు.

## తల్లి మందలించిందని...



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 11:** తల్లి మందలించిందని ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై జగన్మోహన్ తెలిపారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన చల్లా మహేశ్వర కుమారుడు చల్లా ఆదిశ్వర్ తాగుడుకు బానిసై ప్రతిరోజు తాగి ఇంటికి వస్తున్నాడని తల్లి మంద లించిందని ఎస్ఐ తెలిపారు. దీనితో ఆదేశ్వర్ మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉడివేసుకున్నాడని ఎస్ఐ తెలిపారు. తల్లి మహేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

# రైల్వే కూలీలకు సామాజిక భద్రత ఇవ్వండి



రైల్వే కూలీల సమస్యలు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**పల్లె వెలుగు న్యూఢిల్లీ**

భారతదేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో పనిచేసే కూలీల సమస్యలు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లారు. లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పోర్టర్ల జీవనో పాధిని కాపాడాలని, దేశంలోని అన్ని రైల్వే స్టేషన్లలలో పోర్టర్ జీవనోపాధి (కూలీలు )అని కూడా పిలుస్తారని, ఈ రైల్వే కూలీలు దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో పనిచేస్తున్నారని అన్నారు. బ్యాటరీతో నడిచే వాహనాలు, బస్సు సేవలను కూడా అవుట్ సోర్స్ చేస్తున్నామని దీంతో రైల్వే కూలీల(పోర్టర్) ఆదాయం పడిపోయిందని, కూలీల ఆదాయం కూడా తగ్గడంతో రైల్వే కూలీల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్ళాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తెచ్చారు. రైల్వే బోర్డు 2008లో ఇలాంటి సంక్షోభాన్ని పరిష్కరించిందని, ఇక్కడ ఒక ప్రత్యేక విధానాన్ని రూపొందించారని, ఈ పోర్టర్లను రైల్వేలలో ఉంచారు. కాబట్టి నేను అభ్యర్థిస్తున్నాను. రైల్వే కూలీలకు రక్షణ, క్రమబద్ధీకరణ చేయాలని, ఆధునీకరణ యుగంలో బలహీనమైన శ్రామిక శక్తికి సామాజిక భద్రతను అందించడానికి ఒక సమగ్ర పథకాన్ని ప్రవేశపెట్టాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కోరారు.

## విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి



**మహానంది, పల్లె వెలుగు**

వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టడీ అవర్స్ ను పరిశీలించారు. డీఈవో మాట్లాడుతూ.. డీ గ్రేడ్ పిల్లలను ప్రత్యేకమైన దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేసే విద్యార్థుల ప్రగతి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.వంద శాతం ఫలితాల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రతి విద్యార్థి కూడా ప్రతిరోజు ఉదయం 8 గంటల 40 నిమిషాలకు పాఠశాలకు హాజరు అవ్వాలని,ప్రభుత్వం ఇచ్చిన యూనిఫామ్, బూట్లు పుస్తకాలు, మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకొని, మంచి క్రమశిక్షణతో ఉజ్వాల భవిష్యత్తుకు మూలమైన విద్యను అభ్యసించాలని తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల ప్రగతి, అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వందరోజుల ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అనంత అనంతరం పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రామ సుబ్బయ్య, విజయ కుమార్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పార్వతమ్మ, హనుమంత పాల్గొన్నారు.

## దొర్నిపాడు మండలకో-ఆప్షన్ సభ్యుడి ఎన్నిక

### -వైఎస్సార్సీపీ అభ్యర్థి ఏకగ్రీవం

### టీడీపీ రెండు నామినేషన్లను తిరష్కరించిన పీఓ

**-వైఎస్సార్సీపీ అభ్యర్థిని ఏకగ్రీవంగా ప్రకటిస్తూ డిక్లరేషన్ అందించిన ప్రిసైడింగ్ ఆఫీసర్**

**-ఉత్కంఠంగా సాగిన నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన, ఎన్నిక**

**-సంబరాల్లో వైఎస్సార్సీపీ శ్రేణులు**

**అభ్యర్థికి డిక్లరేషన్ పత్రాన్ని అందజేస్తున్న ప్రిసైడింగ్ ఆఫీసర్ గోవిందనాయక్**



**అచ్చుకట్ల షఫీబాషా, కోఆప్షన్ సభ్యుడు**

దొర్నిపాడు తాను ఒక్కటి తలిస్తే దైవం ఒకటి తలిచిందని నానుడి మాట టీడీపీ ఎదురైంది. దొర్నిపాడు మండల కో-ఆప్షన్ సభ్యుడి ఎన్నికలో ఉహించని పరినామం ఎదుర్కొవాల్సి వచ్చింది. దీంతో అనూహ్యంగా వైఎస్సార్సీప్పీ అభ్యర్థి అచ్చుకట్ల షఫీబాషా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తూ ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్ గోవిందనాయక్ డిక్లరేషన్ అందజేశారు, మండలంలో వైఎస్సార్సీపీ తరపున గుండుపాపల గోపవరం అమర్నాథెడ్డి, అర్జునాపురం పార్వతీ, దొర్నిపాడు లక్ష్మిదేవి, చాకరాజువేముల షాజహాన్ ఉన్నారు. ఏడాది క్రితం చాకరాజువేముల ఎంపీటీసీ షాజహాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో వైఎస్సార్సీపీ ముగ్గురు ఓటర్లు ఉన్నారు. అలాగే టీడీపీకి డబ్ల్యా గోవిందిన్నె శ్రీనివాసులు, క్రిష్టిపాడు మహబూబా బాషా, రామచంద్రాపురం రాధ కలిసి వారికి ముగ్గురే ఉన్నారు. అందులో కూడా సాధరణ ఎన్నికల సమయంలో రామచంద్రాపురం, క్రిష్టిపాడు ఎంపీటీసీలు ఇద్దరు వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఇద్దరికి సమాన ఓట్లు ఉండటంతో టాస్ వేసి అభ్యర్థిని ప్రకటిస్తారులే అనుకున్న ఇరు పార్టీ వర్గాలు గమ్మునున్నారు. ఎవరికి అదృష్టం ఉంటే వారినే వరిస్తుందనుకున్నారు. కానీ టీడీపీ అభ్యర్థుల ఇద్దరి నామినేషన్లు తిరష్కరణకు గురికావడంతో టీడీపీ ఊహించని షాక్ తగిలింది.

## కలెక్టర్ ఫోర్ మెన్ కమిటీకి హాజరైన తాళ్లపల్లి కుటుంబ సభ్యులు



**పల్లె వెలుగు నంద్యాల రూరల్**

తాళ్లపల్లి కుటుంబ సభ్యులకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ ఎస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, అర్బన్ తాసిల్దార్, కూడా అధికారి, సబ్ రిజిస్ట్రేషర్ లతో కూడిన ఫోర్ మెన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులు నియమించిన కమిటీకి తాళ్లపల్లె వీరయ్య కుటుంబీకులను 11-12-2025 తేదీన హాజరు కావాలని ఆదేశాలు ఇవ్వడంతో ఈరోజు జరిగిన కమిటీకి కుటుంబ సభ్యులు బి భాగ్యలక్ష్మి, జి జయలక్ష్మి, ఎస్ విజయలక్ష్మి ఈ స్వర్ణలత, పి. శశికళ, పి.అనుష, పి. ఉషారాణి, టి. సుభాషిని, హాజరు కావడం జరిగింది. తాళ్లపల్లి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ పార్టీ ప్రజా సంఘాలు అండగా ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు . స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సాయంత్రం మూడున్నర గంటలకు తాళ్లపల్లి వీరయ్య కుటుంబంతో కమిటీతో జరిగిన నిర్ణయాలను చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పి మురళీధర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, జి.లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, సిపిఐ పట్టణ నాయకుడు ధనంజయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎరిసామి, జిల్లా ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యన్ రంగనాయుడు మాట్లాడుతూ పట్టణంలో బిల్డర్ పబ్బతి వేణు బాల్కొండ హాల్ వద్ద జరుగుతున్న నిర్మాణం లో ఫోర్జరీ సంతకాలతో తాళ్లపల్లె వీరయ్య చెందిన ఆస్తులను అక్రమంగారిజిస్ట్రేషన్ చేయించుకొని తాళ్లపల్లి వీరయ్య కుటుంబానికి అన్యాయం చేయడంతో పాటు ఆ స్థలంలో ఐదంతస్తుల భవనం నిర్మించి ప్రజలు కు మోసగిస్తున్నాడని అనేక ఆ స్థలంలో ఐదంతస్తుల భవనం నిర్మించిఆరోపణలు కూడిన ఆధారాల తో ప్రభుత్వ యంత్రాంగానికి చూపించడం జరిగిందని తెలిపారు . జిల్లా కలెక్టర్ స్పందించి ఫోర్ మెన్ కమిటీని ఏర్పాటు చేసి తాళ్లపల్లి వీరయ్య కుటుంబీకులతో విచారణ చేయడం జరిగిందని తెలిపారు . ఇప్పటికైనా అధికారులు తాళ్లపల్లి వీరయ్య కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి



**మహానంది, పల్లె వెలుగు**

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఏకలవ్య ట్రైబ్స్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ నల్లబోతుల కొండయ్య,ఎండి ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జేఏసీ నాయకుడు రమేష్ లు అన్నారు. గురువారం మహానందిలోని ఈశ్వర్ నగర్ కాలనీలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను పరామర్శించారు. అనంతరం బియ్యం బస్తాలు, దుప్పట్లు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాద బాధితులకు జిల్లా కలెక్టర్, తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం తరపున పక్కా ఇల్లు మంజూరు చేసి, కనీస వసతులు కల్పించాలన్నారు.

# మల్లన్న సేవలో బోయపాటి, తమన్



పల్లె వెలుగు శ్రీశైలం

శ్రీశైలం భ్రమరాంబ, మల్లికార్జున స్వామి, అమ్మవార్లను డైరెక్టర్ బోయపాటి శ్రీను, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్ద వారికి అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. పూజల అనంతరం వేద ఆశీర్వచనం అందించి లడ్డూ ప్రసాదాలు, శేష వస్త్రంతో సత్కరించారు. అఖండ–2 రిలీజ్ కానున్న నేపథ్యంలో వారు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

# పీఎం విశ్వకర్మ యోజనపై అవగాహన

## - నంద్యాలలో ఎం.ఎస్.ఎం.ఈ ఆధ్వర్యంలో ఒకరోజు సదస్సు




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో

నంద్యాల ఇండస్ట్రీస్ ఆఫీస్‌లో ఎం.ఎస్.ఎం.ఈ (ఎం ఎస్ ఎం ఈ) వారి ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ యోజనపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రోగ్రాం యొక్క ప్రయోజనాలను మరింతగా వివరించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ యోజన శిక్షణను పూర్తిచేసుకున్న అనేక మంది అభ్యర్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఎస్.ఎం.ఈ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వీరయ్య , పీఎం విశ్వకర్మ యోజన యొక్క ముఖ్య లక్ష్యాలు, లభ్యమయ్యే ప్రయోజనాలు, శిక్షణ పొందిన వారికి అందించే కిట్లు మరియు రుణ సౌకర్యాల గురించి వివరించారు. వీరయ్య మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన కింద కళాకారులు, పరంపర ఇతర వృత్తులలో నిపుణులు, టెక్నికల్ నైపుణ్యం కలిగిన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక శిక్షణ, టూల్ కిట్ మరియు తక్కువ వడ్డీ రుణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకొని స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలి” అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నిపుణులు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా శిక్షణ అనంతరం లభించే రుణ సౌకర్యాల వినియోగం, మార్కెట్ అవకాశాలు, వ్యాపార విస్తరణ, ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచే మార్గాలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ మహబూబ్ బాషా , సి.ఎం.ఎం. భాస్కర్ రెడ్డి , జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి శ్రీ ఎం.ఎన్.వి. రాజు , జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి , సక్సెస్ఫుల్ పారిశ్రామికవేత్త హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.అభ్యర్థులను ఉత్సాహపరిచేలా, వారి ప్రతిభను గుర్తించేలా ఈ అవగాహన సదస్సు ఉపయోగపడిందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

# ప్రజా దర్బార్‌ను సద్వినియోగం చేసుకోండి

## తహశీల్దార్ పి. రమాదేవి



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల వేదిక కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రమాదేవి కోరారు. గురువారం ఆమె మాట్లాడుతూ..తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా వేదికలో భాగంగా వచ్చే దరఖాస్తులను ప్రజల నుండి ముఖ్యంగా రెవెన్యూ విభాగంలోని భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు.జిల్లా కేంద్రానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు వెళుతున్నారన్నారు. మండలలోని తహశీల్దార్ కార్యాలయంలో సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకుంటే త్వరగా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ఇక్కడ పరిష్కారం సమస్యలు ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక సమర్పించి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఖాళీ స్థలాలను స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాలి

## 14వ తేదీ నాటికి అపరిశుభ్రంగా ఉంటే జరిమానాలు

## జంతువులు, పశువుల యజమానులు స్వచ్ఛతకు సహకరించాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకునేందుకు సన్నద్ధం అవుతున్న కర్నూలు నగరాన్ని ముందుకు క్లీన్ అండ్ గ్రీన్ సిటీ తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతో ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ సిటీ నిర్మాణానికి నగరపాలక తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. గురువారం ఆయన నగరపాలక కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్లీన్ అండ్ గ్రీన్ సిటీ నిర్మాణంలో భాగంగా 4 ప్రధాన కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వాటిని సమర్థవంతంగా ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయగలిగితే క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా ఆవిర్భావం అవుతుందన్నారు. ఖాళీ స్థలాలను 14వ తేదీ నాటికి తప్పనిసరిగా యజమానులు స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాలని, లేనిపక్షంలో తామే శుభ్రం చేయించి జరిమానాలు విధిస్తామని స్పష్టంగా చేశారు. 325 ఖాళీ స్థలాలను గుర్తించి 182 యజమానులకు పలుమార్లు నోటీసులు జారీ చేశామని, యజమానులు ఆచూకీ లభించకపోవడంతో 143 మందికి నోటీసులు అందలేదన్నారు. 14వ తేదీ నాటికి యజమానులకు నోటీసులు అందకపోయిన స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాల్సిందేనని, లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 23 మంది జంతు యజమానులు, 31 పందుల పెంపకపుదారులను గుర్తించామని, వారంలోపు వారు పశువులను, జంతువులను నగర శివార్లలోని చెల్లించకపోతే తాము ఆధీనంలోకి తీసుకుంటామని చెప్పారు. రహదారులపై జంతువులు, పశువులను వదిలేయడం వల్ల ప్రమాదాలు, అసౌకర్యాలు ఎక్కువవుతున్నాయని కమిషనర్ స్పష్టం చేశారు. ఇకపై జంతువులు రహదారులపై సంచరిస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పశువులను తాత్కాలికంగా ఉంచేందుకు ప్రధాన ప్రాంతాల్లో ప్రదేశాల గుర్తింపు ప్రక్రియ జరుగుతోందని చెప్పారు.అదేవిధంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రార్థన మందిరాలు వంటి జనసమ్మర్ద సంస్థలు వీధి కుక్కలు లోపలికి రాకుండా వెంటనే ప్రహారీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్ మిగిలిన ఆహారాన్ని రహదారులపై పడేయడం వల్ల వీధి కుక్కల బెడద పెరుగుతోందని, ఇకపై అటువంటి చర్యలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.సి %డ% డి వేస్ట్ మేనేజ్మెంట్ విధానాన్ని తప్పనిసరిగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ వ్యర్థాలను కార్పొరేషన్ అనుమతి ఉన్న వాహనాలకే అప్పగించాలని, ట్రాక్టర్‌కు రూ.500/- మరియు టిప్పర్‌కు రూ.1,000/- ఛార్జీలు విధించే విధానం అమల్లో ఉందని వివరించారు. చలానును క్యూ ఆర్ కోడ్ ద్వారా చెల్లించే సౌకర్యం



అందుబాటులో ఉందన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేస్తే జరిమానా, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అవసరమైతే 7422992299 నెంబర్‌కు కాల్ చేసి వెంటనే సేవలు పొందవచ్చున్నారు.పర్యావరణ హితం, ప్రజల ఆరోగ్యం, నగర శుభ్రత కోసమే ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరిస్తే నగరాన్ని ఆదర్శ క్లీన్ , గ్రీన్ సిటీగా తీర్చిదిద్దగలమని కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు.స్టేడియం రోడ్డులో ఈట్–స్ట్రీట్ ఏర్పాటు పనులు త్వరితగతిన చేస్తున్నామని, వివిధ రకాల మరమ్మత్తులను త్వరలో పూర్తి చేసి, ఖాళీగా 15 స్టాల్స్‌లను పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే 45 స్టాల్స్‌లకు అద్భుత స్పందన లభిస్తోందని తెలిపారు. అదేవిధంగా ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలకు సంబంధించి వివరాలను తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, తదితరులు పాల్గొన్నారు.

# జూపాడుబంగ్లా మరియు పాములపాడు పోలీసు స్టేషన్‌లు ఆకస్మిక తనిఖీ

## హైవేలో రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

## గ్రామాలలో సి సి కేమరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించండి

## జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్

ఆత్మకూరు సబ్ డివిజన్ పరిదిలోని జూపాడుబంగ్లా మరియు పాములపాడు పోలీసు స్టేషన్ లను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు మరియు స్టేషన్ లోని రిషప్షన్ రూమ్, స్టోర్ రూమ్ ,లాకప్ గదులు,రికార్డు రూమ్ మొదలగునవి పరిశీలించి పరిశుభ్రంగా ఉంచొకోవాలని ఆదేశించారు.అనంతరం పలు రికార్డులు ,పెండింగ్ కేసుల వివరాలపై ఆరాతీశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికతో విని చట్టపరిదిలో వాటిని పరిష్కరించాలని అన్నారు. అత్యవసర సంఘటనలపై త్వరితగతిన స్పందించి బాదితులకు న్యాయం చేసి ప్రజలలో పోలీసు ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలి. పోలీసు స్టేషన్ పరిదిలోని గ్రామాలలో ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకొనుట మరియు ఎలాంటి అల్లర్లు,గొడవలు జరుగకుండా ప్రత్యక శ్రేద్ధ ఉంచడంతో పాటు వారి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు.నేర నియంత్రణలో సి సి కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వాటిని అమలు చెయ్యాలి.హైవేలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో ప్రమాద సూచికలు(సిగ్నల్స్ )ఏర్పాటు చెయ్యాలి. మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. సైబర్ క్రైమ్,బాల్యవివాహాలు, చిన్నారులపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లు,వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, బీట్ డ్యూటీలలో పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ పాల్గొన్నారు.

# జి.ఎన్.ఆర్ ఆసుపత్రిలో వైద్య అద్భుతం

## 79 ఏళ్ల వృద్ధురాలికి విజయవంతమైన మోకాలి శస్త్రచికిత్స

## అనంతపురం వాసి సిద్ధమ్మకు ఉపశమనం..

## వైద్య బృందాన్ని అభినందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగేశ్వరయ్య





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

వయసు పైబడిన వారికి శస్త్రచికిత్సలు చేయడం సవాలుతో కూడుకున్న పని అని, అయితే అత్యాధునిక వైద్య పరిజ్ఞానం మరియు అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో అది సాధ్యమేనని కర్నూలు గాయత్రి ఎస్టేట్ లోని ప్రముఖ జి.ఎన్.ఆర్ (GNR) మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం నిరూపించింది. అనంతపురం జిల్లాకు చెందిన 79 ఏళ్ల వృద్ధురాలికి అత్యంత క్లిష్టమైన మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి ఆమెకు కొత్త నడకను ప్రసాదించారు. **పూర్తి వివరాలు:** అనంతపురం జిల్లాకు చెందిన సిద్ధమ్మ (79) అనే వృద్ధురాలు గత కొంతకాలంగా తీవ్రమైన మోకాలి నొప్పితో బాధపడుతున్నారు. నడవలేని స్థితిలో ఉన్న ఆమెను మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు కర్నూలు గాయత్రి ఎస్టేట్ లోని జి.ఎన్.ఆర్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగేశ్వరయ్య పర్యవేక్షణలో.. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాజయ్య రోగిని క్షుణ్ణంగా పరీక్షించారు. వయసు రీత్యా రిస్క్ ఉన్నప్పటికీ, పేషెంట్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మోకాలి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ రాజయ్య తన బృందంతో కలిసి సిద్ధమ్మకు విజయవంతంగా మోకాలి ఆపరేషన్ నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో జనరల్ సర్జన్ డాక్టర్ రామచంద్ర మరియు అనస్థీషియా నిపుణులు (మత్తు డాక్టర్) డాక్టర్ మునిస్వామి కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 79 ఏళ్ల వయసులో అనస్థీషియా ఇవ్వడం ఎంతో క్లిష్టమైనప్పటికీ, డాక్టర్ మునిస్వామి తమ అనుభవంతో ఆపరేషన్ విజయవంతం కావడానికి సహకరించారు. **వైద్యుల స్పందన:** శస్త్రచికిత్స అనంతరం డాక్టర్ నాగేశ్వరయ్య మాట్లాడుతూ.. “జి.ఎన్.ఆర్ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ఇతర జిల్లాల నుండి వచ్చే రోగులకు కూడా మేము అత్యుత్తమ వైద్యం అందిస్తున్నామని” తెలిపారు. ఆపరేషన్ విజయవంతం చేసిన డాక్టర్ రాజయ్య, డాక్టర్ రామచంద్ర, డాక్టర్ మునిస్వామిలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం పేషెంట్ సిద్ధమ్మ కోలుకుంటున్నారని, ఆమె కుటుంబ సభ్యులు జి.ఎన్.ఆర్ ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజా దర్బార్‌ను సద్వినియోగం చేసుకోండి

**తహాశీల్దార్ పి. రమాదేవి.**

మహానంది, పల్లె వెలుగు

మహానందిలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల వేదిక కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ రమాదేవి కోరారు. గురువారం ఆమె మాట్లాడుతూ..తహాశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా వేదికలో భాగంగా వచ్చే దరఖాస్తులను ప్రజల నుండి ముఖ్యంగా రెవెన్యూ విభాగంలోని భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు.జిల్లా కేంద్రానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు వెళుతున్నారన్నారు. మండలలోని తహాశీల్దార్ కార్యాలయంలో సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకుంటే త్వరగా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ఇక్కడ పరిష్కారం సమస్యలు ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక సమర్పించి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చల్లగిరిగలలో గురువిరెడ్డిని పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



పోరుమామిళ్ల, డిసెంబర్ 11 (పల్లె వెలుగు)

పోరుమామిళ్ల మండలం చల్లగిరిగల గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణపల్లి గ్రామానికి చెందిన గోపవరం గురువిరెడ్డి గారిని మాజీ పంచాయతీ రాజ్ %డ% రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. దాదాపు పది సంవత్సరాలుగా కాలు, చేతికి పక్షవాతం రావడంతో ఇంటికే పరిమితమైన గురువిరెడ్డి గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ 'గురువిరెడ్డి గారు గత 30 సంవత్సరాలుగా చల్లగిరిగల పంచాయతీ రాజకీయాల్లో బలమైన నాయకుడు. కాంగ్రెస్ పార్టీ కాలం నుంచి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నిస్వార్థంగా పార్టీ కోసం శ్రమించారు. ఇప్పటికీ ఆరోగ్యం సహకరించకపోయినా, వైయస్ కుటుంబంపై ఉన్న అభిమానంతో పార్టీకి మద్దతు ఇస్తూనే ఉన్నారు. నాకు కూడా గురువిరెడ్డి గారు 30 ఏళ్ల నాటి మంచి మిత్రుడు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ రాజకీయాల్లో క్రియాశీలంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్, డాక్టర్ బాబు (మాజీ సర్పంచ్ ముస్త్రెడ్డిపల్లి), పి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వీసుల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సర్వీసుల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా సానుకూల అవగాహన పెంపు, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్స్, జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సంసిద్ధత, సేవల విజిబిలిటీ వంటి పలు కీలక అంశాలపై సమీక్ష జరిగింది. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని మెరుగుపరచే దిశగా నంద్యాల జిల్లా అన్ని పారామీటర్లలో రాష్ట్రంలో టాప్ టెన్ లో నిలిపేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సేవల నాణ్యత, ప్రజలకు అందుతున్న ఫలితాలు, ఫిర్యాదుల పరిష్కారం, పారదర్శక వ్యవస్థ వంటి అంశాల్లో ఏ పారామీటర్‌లోనూ జిల్లా దిగువ స్థానంలో లేకుండా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించిన మార్గదర్శకాలను జిల్లా స్థాయిలో అధికారులు కట్టుబడి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ ప్రజలకు చేరువ కావాలనీ, వారి సమస్యలు తక్షణమే పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అంతేకాక, ఉత్తమ ప్రాక్టీసుల ఆధారంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి చర్యలను విజయగాథల రూపంలో రూపొందించే పనిపై శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచే విధంగా మంచి పద్ధతులను ప్రదర్శిస్తూ, ప్రజలకు ఉపయోగకరమైన సేవలను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవల అందుబాటు కల్పించేందుకు అందరూ సమన్వయంతో, కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# జి.ఎన్.ఆర్ ఆసుపత్రిలో వైద్య అద్భుతం: 79 ఏళ్ల వృద్ధురాలికి విజయవంతమైన మోకాలి శస్త్రచికిత్స

**అనంతపురం వాసి సిద్ధమ్మకు ఉపశమనం.. వైద్య బృందాన్ని అభినందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగేశ్వరయ్య**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

వయసు పైబడిన వారికి శస్త్రచికిత్సలు చేయడం సవాలుతో కూడుకున్న పని అని, అయితే అత్యాధునిక వైద్య పరిజ్ఞానం మరియు అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో అది సాధ్యమేనని కర్నూలు గాయత్రి ఎస్టేట్ లోని ప్రముఖ జి.ఎన్.ఆర్ (%+చీ=%) మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం నిరూపించింది. అనంతపురం జిల్లాకు చెందిన 79 ఏళ్ల వృద్ధురాలికి అత్యంత క్లిష్టమైన మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి ఆమెకు కొత్త నడకను ప్రసాదించారు.

**పూర్తి వివరాలు:**




అనంతపురం జిల్లాకు చెందిన సిద్ధమ్మ (79) అనే వృద్ధురాలు గత కొంతకాలంగా తీవ్రమైన మోకాలి నొప్పితో బాధపడుతున్నారు. నడవలేని స్థితిలో ఉన్న ఆమెను మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు కర్నూలు గాయత్రి ఎస్టేట్ లోని జి.ఎన్.ఆర్ ఆసుపత్రికి తీసుకువచ్చారు.

ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగేశ్వరయ్య పర్యవేక్షణలో.. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాజయ్య రోగిని క్షుణ్ణంగా పరీక్షించారు. వయసు రీత్యా రిస్క్ ఉన్నప్పటికీ, పేషెంట్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మోకాలి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు.ఈ క్రమంలో ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ రాజయ్య తన బృందంతో కలిసి సిద్ధమ్మకు విజయవంతంగా మోకాలి ఆపరేషన్ నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో జనరల్ సర్జన్ డాక్టర్ రామచంద్ర మరియు అనస్థీషియా నిపుణులు (మత్తు డాక్టర్) డాక్టర్ మునిస్వామి కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 79 ఏళ్ల వయసులో అనస్థీషియా ఇవ్వడం ఎంతో క్లిష్టమైనప్పటికీ, డాక్టర్ మునిస్వామి తమ అనుభవంతో ఆపరేషన్ విజయవంతం కావడానికి సహకరించారు.

**వైద్యుల స్పందన:**

శస్త్రచికిత్స అనంతరం డాక్టర్ నాగేశ్వరయ్య మాట్లాడుతూ.. "జి.ఎన్.ఆర్ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ఇతర జిల్లాల నుండి వచ్చే రోగులకు కూడా మేము అత్యుత్తమ వైద్యం అందిస్తున్నామని" తెలిపారు. ఆపరేషన్ విజయవంతం చేసిన డాక్టర్ రాజయ్య, డాక్టర్ రామచంద్ర, డాక్టర్ మునిస్వామిలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ప్రస్తుతం పేషెంట్ సిద్ధమ్మ కోలుకుంటున్నారని, ఆమె కుటుంబ సభ్యులు జి.ఎన్.ఆర్ ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి మరియు హాస్పిటల్ మెయింటెనెన్స్ ఇంచార్జి కుమార్, కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంగ్లీష్ అర్థం కాకనే.. కర్నూలు డైట్ కాలేజీలో విద్యార్థిని బలవన్మరణం



## 20 రోజుల క్రితమే వాట్సాప్‌లో సూసైడ్ నోట్.. తండ్రి ఆదినారాయణ వెల్లడి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

చదువుల ఒత్తిడి, భాషా సమస్య ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. ఇంగ్లీష్ పాఠాలు అర్థం కావడం లేదన్న మనస్తాపంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన కర్నూలు రూరల్ పరిధిలోని ప్రభుత్వ డైట్ (%ుజ%) కాలేజీలో చోటుచేసుకుంది. మృతురాలిని మిడుతూరు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన చంద్రకళ (17) గా గుర్తించారు.

**పూర్తి వివరాలు:** పోలీసులు మరియు కుటుంబ సభ్యుల సమాచారం మేరకు.. చంద్రకళ కర్నూలులోని డైట్ కాలేజీలో టీటీసీ చదువుతోంది. అయితే, గురువారం ఆమె కాలేజీ హాస్టల్ గదిలోని కిటికీ గ్రిల్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తోటి విద్యార్థులు గమనించేసరికి ఆమె విగతజీవిగా వేలాడుతూ కనిపించింది. దీంతో కాలేజీలో తీవ్ర విషాదం అలుముకుంది.

**20 రోజుల క్రితమే వాట్సాప్‌లో..** ఈ ఘటనపై మృతురాలి తండ్రి ఆదినారాయణ సంచలన విషయాలు వెల్లడించారు. తన కూతురు ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని, కేవలం చదువు భయమే కారణమని స్పష్టం చేశారు. "నా కూతురికి ఇంగ్లీష్ మీడియం చదువు అర్థం కావడం లేదు. అందుకే 20 రోజుల క్రితమే 'నేను చనిపోతున్నాను' అని వాట్సాప్‌లో మెసేజ్ (సూసైడ్ నోట్) పెట్టింది. కానీ మేము గమనించలేకపోయాము" అని తండ్రి కన్నీరుమున్నీరుగా విలపించారు. తమకు ఎవరిపైనా అనుమానం లేదని ఆయన పోలీసులకు తెలిపారు.
సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దిగుబడిలో అద్భుత ఫలితాలు..



మహానంది, పల్లె వెలుగు

అవగాహన పెంచుకుంటేనే పంటల దిగుబడిలో అద్భుత ఫలితాలు సాధించవచ్చని తెలంగాణ రైతురత్న అవార్డు గ్రహీత పాటుకూరి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానందిలోని ఎస్వీఆర్ కల్యాణ మండపంలో మహానంది మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలం అరటి, పసుపు
ఉత్పత్తిదారుల సంఘాన్ని పరిశీలించడానికి వచ్చారన్నారు. నాబార్డు సహకారంతో పండిన పంటలకు గిట్టుబాటు ధరతోపాటు విదేశాలకు ఎగుమతి చేసుకోవడానికి అనుసరించాల్సిన మార్కెటింగ్ విధానాలను తెలుసుకున్నారు.అంతకు ముందు మహానంది పుణ్యక్షేత్రంలోని శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పన్నంగి రమణయ్య, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ దూదేకుల చిన్న మాబుహుస్సేన్, సంఘం అధ్యక్షులు పులిబండ్ల లక్ష్మయ్య, పెద్దబాబు, ఆది రెడ్డి, ప్రవీణ్ కుమార్రెడ్డి, డీపీ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్ ధ్యేయం..

కోసిగి, డిసెంబర్ – 11(పల్లెవెలుగు):





మండల పరిధి ముగలదొడ్డి, కొల్మనపేట గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రూ. 1.28 కోట్లతో ప్రభుత్వ అనుమతితో( ఒక్కో పంచాయతీ భవనానికి 32 లక్షలు రూపాయలు) భూమి పూజల కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా ఒక్కో భవన నిర్మాణం కోసం మంజూరు చేసిన నిధులతో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ప్రసంగించారు. అభివృద్ధి – సంక్షేమం మా డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రధాన ధ్యేయం. గ్రామాల అభివృద్ధిప్రజల సంక్షేమంయిరైతుల పురోగతి కోసం మాన్య సీఎం నారా చంద్రబాబు నాయుడు సమయానుకూలంగా పనిచేస్తున్నారని, గతంలో కూడా ఎన్డీఏ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకుంటే, ఆ కాలంలో వచ్చిన పురోగతే మనకు ఇప్పుడు పునాది. ఇప్పుడు మన ప్రభుత్వం ఆ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. ఇవాళ ప్రారంభిస్తున్న ఈ పంచాయతీ భవనాలు గ్రామాలకు కొత్త దిశ చూపుతాయి. ముందుకు వెళ్లాల్సింది మనమే%ౌ% అభివృద్ధిలో వెనుకడుగు ఉండదు," అన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరవ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామస్థుల అవసరం ఏంటో, ఏ సమస్యలు అత్యవసరం అనేది తెలుసుకొని ప్రభుత్వం నిధులు కేటాయించడం అభినందనీయం ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి గారి ప్రసంగం. "గ్రామాల అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదు. వాటి ద్వారా ప్రజలకు అందే సేవలు, పారదర్శక వ్యవస్థ, గ్రామాల స్థాయి పెరుగుదల కూడా ముఖ్యం. ఈ శంకుస్థాపనలతో కోసిగి మండలం అభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలైంది. మన డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నిజమవుతున్నాయి," అన్నారు. జనసేన, టీడీపీ కలిసి పని చేస్తే మాత్రమే గ్రామాలు నిజమైన అర్థంలో బలపడతాయి. ఈ భవనాలు గ్రామ ప్రజలకు చాలా ఉపయోగపడతాయి, అంటూ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు కోసిగి మండల సీనియర్ నాయకులు ముత్తురెడ్డి మండల అధ్యక్షులు రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, పెద్దకడబూరు మండల టీడీపీ అధ్యక్షులు బసలదొడ్డి మల్లికార్జున, పెద్దకడబూరు హనుమంత రెడ్డి,జ్ఞానేష్, సొసైటీ చైర్మన్లు ఆంజనేయులు నాడిగేని అయ్యన్న, నరసప్ప, కోసిగి మైనార్టీ నాయకులు గౌస్ బాషా, క్లస్టర్ ఇంచార్జి మురళి, రంగారెడ్డి, పెద్దకడుబుర్ రామాంజనేయులు, అంజి,మరియు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత భారీగా హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# అధికారుల నిర్లక్ష్యం.. బాలుడికి గాయాలు..

కోసిగి, డిసెంబర్ – 11 (పల్లెవెలుగు):



మండల పరిధి దిద్ది గ్రామంలో నిన్నటి రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల, వంట నిర్వాహకులు నిర్లక్ష్యం కారణంగా ఓ బాలుడు సాంబార్ లో పడి గాయాల పాలయ్యాడు విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు గురువారం పాఠశాలను సందర్శించి జరిగిన సంఘటనపై ప్రధానోపాధ్యాయులు, అయ్యస్వామి,హనుమంత్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాలుడు మా పాఠశాలకు సంబంధించిన బాలుడు కాదని, మధ్యాహ్న భోజనం చేస్తున్న కార్మికురాలు మనుమడు అని వంట కార్మికులకు పిల్లలను వంటలు చేసే దగ్గరికి తీసుకోరావద్దు అని అనేకసార్లు తెలిపినవారు పట్టించుకోకపోవడంతోనే ఈ సంఘటన జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ పాఠశాలల వంట ఏజెన్సీ,నిర్వాహకులను తొలగించాలి అన్నారు. కోసిగి మండలం వ్యాప్తంగా 48 ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు వంటలు చేస్తున్నారు ప్రతి పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు వంట నిర్వాహకులకు పిల్లలను దగ్గర పెట్టుకుని వంటలు చెయ్యొద్దండి అని చెప్పినా కూడా వంట నిర్వాహకులు వినడం లేదని అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కనీసం ఒక్కరోజు కూడా పాఠశాలలను సందర్శించి వంట ఏజెన్సీ,కార్మికులకు,(నిర్వాహకులకు) ఎలాంటి అవగాహనలు చేయడం లేదని అధికారులు తమ కుర్చీలకే పరిమితం అవుతున్నారు. తప్ప ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే పాఠశాలలను సందర్శించి హడావుడి చేస్తున్నారు అని అధికారుల తీరుపై మండిపడ్డారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా వంట ఏజెన్సీ, నిర్వాహకుల పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని,అన్నారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు ఏ పాఠశాలలో పునరుత్తం కాకుండా అధికారులు చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో అధికారుల తీరు నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈరన్న రవి,మను, ఉపాధ్యాయులు, నారాయణ,పాఠశాల చైర్మన్, జయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

# పర్లపాడు పంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయని పంచాయతీ సెక్రెటరీని విధుల నుండి తొలగించాలి..

## ప్రజలకు సమాచార హక్కు చట్టం ప్రకారం తెలుసుకోవడం కోసం కార్యాలయంలో ఎటువంటి బోర్డు ఏర్పాటు చేయని పంచాయతీ సెక్రెటరీ జాషువా....

## చట్టం వచ్చి 20 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు పంచాయతీ కార్యాలయంలో సమాచార బోర్డు ఏర్పాటు చేయనీ వైనం...

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...



**రాజుపాలెం మండలం డిసెంబర్ 11 పల్లె వెలుగు**

పర్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ జవాబుదారితనాన్ని విధులు బాధ్యతలు నిధులను ప్రతి ఒక్క పౌరుడు తెలుసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 2005 సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయని పంచాయతీ సెక్రెటరీ నెపోలియన్ జాషువాను తక్షణమే విధుల నుండి తొలగించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను అధికారుల విధులను బాధ్యతలను పరిపాలనకు సంబంధించిన విషయాలను తెలుసుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం 2005 సమాచార హక్కు చట్టం తీసుకొచ్చిందని అయితే సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ కార్యాలయంలో సంబంధించిన బోర్డు ఏర్పాటు చేయకుండా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు,పర్లపాడు గ్రామపంచాయతీ సెక్రటరీ పూర్తిస్థాయిలో వచ్చిన నిధులను దుర్వినియోగం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా వచ్చిన నిధులను పక్కదారి పట్టించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని వారన్నారు, సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేస్తే ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పాలనే చెడ్డ ఉద్దేశంతోనే ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించారని చాలా స్పష్టంగా అర్థమవుతుంది అని వారు విమర్శించారు, 2005 సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయడానికి నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రెటరీ తక్షణమే విధుల నుండి తొలగించాలి, మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ఇటువంటి వారిపై ఎటువంటి పర్యవేక్షణ లేకుండా ఇటువంటి అధికారులకు సపోర్ట్ చేస్తూ నిధులను దుర్వినియోగం చేయుటకు ఇటువంటి అధికారులకు సహకరిస్తున్నారని వారు విమర్శించారు, దాదాపుగా రెండు సంవత్సరాల కాలంలో లక్షల రూపాయల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని వారన్నారు, జిల్లా కలెక్టర్ గారు ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకొని సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయుటకు నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రటరీని విధుల నుండి తొలగించాలని ఈయనకు సపోర్ట్ చేస్తున్న ఎంపీడీవో గారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి తెలియజేస్తున్నాం....





# మన గ్రోమోర్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీలు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు

## అమ్మిన ప్రతి బస్తాను డిబిటి పద్ధతిలో నమోదు చేసి రైతులకు ఇవ్వాలి,ఏడి ఏ కె రామ మోహన్ రెడ్డి

## అమ్మిన ప్రతి బస్తాకు రైతుకు నగదు బిల్లు ఇవ్వాలి మండల వ్యవసాయి అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి

**ముద్దనూరు డిసెంబర్ 11 పల్లె వెలుగు**

ముద్దనూరు మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నట్లు ఏడీ ఏ కె రామ మోహన్ రెడ్డి మరియు నాణ్యత ప్రమాణాల అధికారి మరియు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఏవో వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. యూరియా నిల్వలను పరిశీలించి, స్టాక్ రిజిష్టర్ ,బిల్లు పుస్తకాలను పరిశీలించి నట్లు తెలిపారు.డిబిటి మిషన్ లో అమ్మకాల వివరాలను పరిశీలించారు.రైతుల నుండి ఫిర్యాదులు వస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు కావాల్సిన యూరియా పరిమాణం రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంది అన్నారు.వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మిన ప్రతి బస్తాను డిబిటి మిషన్ లో నమోదు చేసి రైతులకు ఇవ్వాలి అన్నారు.అనంతరం గోడౌన్ లో స్టాక్ నిల్వలను పరిశీలించారు.రైతులు అనవసరంగా యూరియా ను వాడరాదు అన్నారు.అధికంగా వాడితే పంటలకు అనర్థం కలుగుతుంది అన్నారు.పంట దిగుబడులపైన ప్రభావం చూపుతుంది అన్నారు.అమ్మిన ప్రతి బస్తా కు నగదు బిల్లును రైతుల కు ఇవ్వాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రోమోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తమిళనాడు ప్రభుత్వం దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హెూదా కల్పించడం హర్షనీయం,,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 11**

దళిత క్రిస్టియన్ లకు నేడు ఎస్సీ హెూదా కల్పించిన తమిళనాడు సీఎం స్టాలిన్ కి అభినందనీయం. రాబోయే రోజుల్లో మిగతా రాష్ట్రాల్లో కూడా ఈ విధంగానే అమలు చేయాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాట్లాడారు





# ఆదోని జిల్లా సాధన జేఏసీ రిలే దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు

## జిల్లా చేయకపోతే మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటాం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 11**

ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రెండో రోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధనకై ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మద్దతుగా పాల్గొన్న ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి యువసేన విద్యార్థి నాయకులు దీక్షా శిబిరంలో పాల్గొనడం జరిగింది , ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ గౌరవ అధ్యక్షులు కమల గణేష్ , బతకన్న, రాజీవ్ రెడ్డి యువసేన నాయకులు బాబూలాల్, చాంద్ బాషా, ఆదోని జిల్లా సాధన విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్ నాయుడు ఉదయ్, రఘు, కృష్ణ, కాజా, అఫ్రిద్ లు దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాల, కండువా వేసి దీక్ష ప్రారంభించారు ఈ దీక్షకు ప్రజాసంఘాల నాయకులు ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదీర్ మూమెంట్ ఫర్ యూత్ నాయకులు ఇస్మాయిల్ , చాంద్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాజు, సిపిఐ ఎం ఎల్ నాయకులు సత్యన్నా , మాల మహానాడు నరసన్న మాట్లాడుతూ ఆదోని జిల్లా గా ప్రకటించడానికి ఆదోని పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఇతర నియోజకవర్గాలకు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని చేయాలంటే పరిపాలకులు ఆదోని జిల్లాగా ప్రకటించాలని పరిపాలన వికేంద్రీకరణ చేయాలని అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతం లో వలసలు నివారించాలంటే పరిశ్రమలు ఏర్పాటు ఉపాధి కల్పన సాగునీరు తాగునీరు అందుబాటులోకి వస్తే వలసలు ఆగుతాయని సాగునీరు తాగునీరకై పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సరిగా తిన పూర్తి చేయాలని అన్నారు తక్షణమే కోటవే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు ,ఈకార్యక్రమంలో,ఇమ్రాన్ ,ప్రకాష్ రెడ్డి , చికెన్ రాజా హుసేని ,సూర్యప్రకాశ్ రెడ్డి, నాగలదిన్నె మహమ్మద్, నూర్ భాషా గువ్వల దొడ్డి గిడ్డయ్య, రామకృష్ణ యాదవ్ ,భరత్ రెడ్డి ,బోయ శ్రీను, డిజి ఫణీంద్ర, రాము, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

# తాగిన మైకంలో డ్రైనేజ్ కాలువలో పడిన మనిషిని రక్షించారు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 11 పల్లె వెలుగు**



ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో మన శ్రీనివాస నగర్ లోని 9వ వార్డులో ఉన్న మదూరు కాలువలో ఒక వ్యక్తి ??? ఫుల్లుగా తాగిన మైకంలో కాలువలో పడిపోయాడు. దాదాపు అరగంట పాటు ఎవరూ చూడలేదు.

అటువైపు వెళుతున్న నేను అది గమనించి తాడును తీసుకొని వచ్చి చుట్టుపక్కల వారి సహాయంతో అతనిని బయటకు తీయడం జరిగినది.

అతను క్షేమం.సహాయం చేసిన వారికి ధన్యవాదములు. ?అతను పెద్ద వయసు వ్యక్తి కావడం వల్ల క్షేమంగా బయటపడ్డాడు, అదే చిన్న పిల్లలైతే పరిస్థితి ఏంటి? కాలువ వెంబడి ప్రయాణించేవారు ముఖ్యంగా చిన్నపిల్లలు జాగ్రత్త.........

ఇట్లు
అందరికీ అందుబాటులో
మీ
షేక్ జిలాని భాష
14 వ వార్డు కౌన్సిలర్
మన శ్రీనివాస నగర్ ప్రొద్దుటూరు.
90 30 75 79 51

# అమరావతి క్వాంటమ్ వ్యాలీలో రూ.200 కోట్లతో గ్లోబల్ బయో ఫౌండ్రీ

అమరావతిలో గ్లోబల్ క్వాంటమ్ బయో ఫౌండ్రీ ఏర్పాటుకు ప్రతిపాదన
నూతన ఔషధాల పరిశోధనల కోసం రూ.200 కోట్ల పెట్టుబడి
ముఖ్యమంత్రి చంద్రబాబుతో పరిశోధకులు, విద్యావేత్తల బృందం భేటీ
క్వాంటమ్ వ్యాలీని ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారుస్తామన్న సీఎం
దేశంలోనే తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకోసిస్టంగా రూపకల్పన




ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, అత్యాధునిక సాంకేతిక పరిశోధనలకు కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న 'క్వాంటమ్ వ్యాలీ'ని వేదికగా చేసుకొని, నూతన ఔషధాలు, మెటీరియల్ సైన్స్‌పై పరిశోధనలు చేసేందుకు 'గ్లోబల్ క్వాంటమ్ బయో ఫౌండ్రీ' ముందుకొచ్చింది. రూ. 200 కోట్ల పెట్టుబడితో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పలు దేశాలకు చెందిన పరిశోధకులు, విద్యావేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో కూడిన బృందం సమావేశమై తమ ప్రతిపాదనలను వివరించింది. ఈ సందర్భంగా గ్లోబల్ క్వాంటమ్ బయో ఫౌండ్రీ ప్రతినిధులు మాట్లాడుతూ, అమరావతిలో ఏర్పాటు చేయబోయే ఈ కేంద్రం దేశంలోనే తొలి క్వాంటమ్ బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టంగా నిలుస్తుందని తెలిపారు. మాలిక్యులర్ మోడలింగ్, డ్రగ్ డిస్కవరీ సిమ్యులేషన్స్, మెటీరియల్ సైన్స్ వంటి క్లిష్టమైన రంగాల్లో తమ పరిశోధనలు సాగుతాయని ముఖ్యమంత్రికి వివరించారు. ఏపీ ప్రభుత్వ విధానాలు, క్వాంటం వ్యాలీ ఏర్పాటు వంటి అంశాలు తమను ఎంతగానో ఆకర్షించాయని వారు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఆధునిక పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వైద్యారోగ్యం, ఔషధాల తయారీ వంటి రంగాల్లో విస్తృత పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. క్వాంటమ్ పరిశోధనల ద్వారా బయోసెన్సార్ల వంటి అప్లికేషన్లను అభివృద్ధి చేసి, వాటి ఫలాలను ప్రజా ప్రయోజనాల కోసం అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గతంలో ఐటీ, జీనోమ్ వ్యాలీ వంటివి ఎలా విజయవంతమయ్యాయో, ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ కూడా అదే స్థాయిలో నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే అమరావతిలో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రం (ఏక్యూసీసీ) కార్యకలాపాలు ప్రారంభిస్తుందని చంద్రబాబు తెలిపారు. జాతీయ క్వాంటమ్ మిషన్‌ను అందిపుచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతోందని వివరించారు. క్వాంటమ్ బయో ఫౌండ్రీ ఏర్పాటు ఒక వినూత్న ఆలోచన అని అభినందించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, రవాణా వంటి కీలక రంగాల భాగస్వాములందరూ క్వాంటమ్ వ్యాలీ సేవలను వినియోగించుకునేలా ఒక సమగ్ర ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఐఐటీలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలకు ఇది కీలక కేంద్రంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.






## బాలా మామయ్య నట తాండవం చూడబోతున్నాం: మంత్రి నారా లోకేశ్

అఖండ-2 రిలీజ్
సోషల్ మీడియాలో స్పందించిన మంత్రి నారా లోకేశ్
సౌండ్ బాక్సులు బద్దలయ్యే విజయం సాధించాలని ఆకాంక్ష
ఐదు దశాబ్దాల చరిత్రలో మరో ఘనవిజయమన్న లోకేశ్
చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రాబోతున్న 'అఖండ 2' చిత్రం రేపు (డిసెంబరు 12) విడుదల కానున్న నేపథ్యంలో ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఈ సినిమా అఖండ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది."'అఖండ 2' సినిమాలో బాలా మామయ్య నట తాండవం ప్రేక్షకులకు కనువిందు చేయనుంది. గాడ్ ఆఫ్ మాసెస్ మూవీ అంటే సౌండ్ బాక్సులు బద్దలయ్యే విజయ నినాదం" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ చిత్రం భారీ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు."ఐదు దశాబ్దాల సినీ చరిత్రలో మరో ఘనవిజయం సొంతం చేసుకోబోతున్న బాలా మామయ్యకు అభినందనలు" అంటూ బాలకృష్ణను కొనియాడారు. లోకేశ్ తన పోస్టులో »#Akhanda2Thaandavamμ, »#Akhanda2μ అనే హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జోడించారు. బాలకృష్ణ హీరోగా గతంలో వచ్చిన 'అఖండ' చిత్రం ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో నారా లోకేశ్ చేసిన ఈ వ్యాఖ్యలు నందమూరి అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి.

# విద్యార్థులు, యువకులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి




## డీఎస్పీ ఎం ఎన్ భార్గవి,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 11

విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ ఎం.ఎన్ భార్గవి పిలుపునిచ్చారు, హాలో యువత మేలుకో మత్తు పదార్థాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో అనే నిదానంతో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్లని వారూ ఆవిష్కరించారు ఈ

సందర్భంగా డీఎస్పీ ఎం ఎన్, భార్గవి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు పట్టుకునే మత్తు పదార్థాల రవాణా కేసులో అధిక శాతం యువకులే పట్టుబడుతున్నారని ఆయన పేర్కొన్నారు, విద్యార్థులు యువకులు చిన్న వయసు నుండే డ్రగ్స్, గంజాయి, గుట్కా, మద్యం లాంటివి సేవించడం వల్ల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా విద్య ఉద్యోగం భవిష్యత్తు దెబ్బతినడంతో పాటు చిన్నచిన్న ఆనందాలు, సమాజశాంతి శాశ్వతంగా దెబ్బతింటుందని ఆయన అన్నారు, విద్యార్థులు యువకుల ప్రవర్తన పైన తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించాడు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో యువకుల్లో మత్తు పదార్థాలు వాడకం వల్ల జరిగే అనర్థాల పైన అవగాహన కల్పించేందుకు పోస్టర్లు కరపత్రాలతో ప్రచారం చేయడం అభినందించదగ్గ విషయమని వారు తెలిపారు యువతను తప్పుదోవ పట్టించే గంజాయి మాఫియా, వ్యాపారులు అక్రమ దందాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ప్రతి విద్యార్థి,యువకుడు కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం కలిసి పని చేస్తే గంజాయి డ్రగ్స్ రవాణా ను పూర్తిగా అరికట్టవచ్చని వారు పిలుపునిచ్చారు.

ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి రాజీవ్. పట్టణ నాయకులు చిన్న మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మాదకద్రవాలు వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విద్యార్థుల్లో యువకుల్లో అవగాహన కలిగించేందుకు జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామీణ ప్రాంతాల వరకు ప్రతి స్కూలు, కాలేజీ, వాడవాడలో మండల లో, ప్రచారం నిర్వహించడంతోపాటు సెమినార్లు, ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు మత్తు పదార్థాల వ్యసనం ఒక వ్యక్తి సమస్య కాదని అది కుటుంబం, సమాజం పైన, ప్రభావం చూపే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున యువకులు ఆలోచించి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చదువు పైన, క్రీడల వైపు దృష్టి సారించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. సంతోష్. వెంకట్. విష్ణు. వాలి. తదితరులు పాల్గొన్నారు

# చిత్తూరు జిల్లాలో మహమ్మారి!

## 3 నెలల్లో 3 లక్షల మందికి కేన్సర్ స్క్రీనింగ్

- వేలాది మందికి వ్యాధి నిర్ధారణ
- వైద్యశాఖలో ఆందోళన కలిగిస్తున్న గణాంకాలు
- చిత్తూరు జిల్లాలో పెరుగుతున్న కేసులు

చిత్తూరు జిల్లాలో కేన్సర్ వ్యాప్తి భయానకస్థాయికి చేరుకుంటోందన్న సంకేతాలు వెలుగులోకి వచ్చాయి. సెప్టెంబర్ 3వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా మెగా కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించిన ఆరోగ్య శాఖ, మొత్తం 2,99,610 మంది ప్రజలకు పరీక్షలు చేసింది. ఈ విస్తృత స్థాయి పరీక్షల్లో వచ్చిన ఫలితాలు జిల్లా వైద్యవర్గాలను, పాలకవర్గాలను ఉలిక్కిపడేలా చేశాయి. స్క్రీనింగ్‌కు హాజరైన వారిలో 5,802 మందికి కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ కావడం జిల్లాలో ఈ వ్యాధి ఎంత వేగంగా వ్యాపిస్తోందో మరోసారి స్పష్టంగా చెప్పింది.

### అప్రమత్తంగా ఉండండి...

జిల్లా వ్యాప్తంగా నమోదైన ఈ గణాంకాలు ప్రజలకు, అధికార యంత్రాంగానికి ఒక స్పష్టమైన హెచ్చరికగా నిలిచాయి. కేన్సర్‌ను నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి మరింత దిగజారుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముందస్తు పరీక్షలు, ప్రమాదకర అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండటం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం వలన మాత్రమే పెరుగుతున్న ప్రభావాన్ని తగ్గించగలవని అధికారులు స్పష్టం చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో కేన్సర్ కేసుల పెరుగుదలపై రాబోయే రోజుల్లో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుంటుందో ఆసక్తిగా మారింది.

### మహిళల్లో బ్రెస్ట్, సర్వికల్ క్యాన్సర్లు ..

జిల్లాలో మహిళల ఆరోగ్య పరిస్థితిపై కూడా ఈ స్క్రీనింగ్ ఫలితాలు పెద్ద సవాలు లేవనెత్తాయి. మొత్తం కేసుల్లో 873 మందికి బ్రెస్ట్ క్యాన్సర్, 2,056 మందికి గర్భాశయ (సర్వికల్) క్యాన్సర్ ఉన్నట్లు వెల్లడైంది. ఈ సంఖ్యలు జిల్లాలో మహిళల ఆరోగ్యంపై తక్షణ చర్యలు అవసరమని సూచిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు సకాలంలో పరీక్షలు చేయించుకోవడాన్ని సాధారణంగా నిర్లక్ష్యం చేస్తారు. సిగ్గు, సమయం లేకపోవడం, వైద్య సేవల దూరం, ఆర్థిక సమస్యలు కలిసి మహిళలను పరీక్షల నుంచి దూరం చేస్తున్నాయి. సర్వికల్ క్యాన్సర్‌కి ప్రధాన కారణమైన హెచ్‌పీవీ వైరస్ గురించి ప్రజల్లో పెద్దగా అవగాహన లేదు. ప్రారంభ దశల్లో ఇది లక్షణాలు చూపకపోవడం వల్ల చాలా మంది ఆలస్యంగా ఆసుపత్రులకు చేరతారు. బ్రెస్ట్ క్యాన్సర్ విషయంలో కూడా స్వీయ పరిశీలన, వార్షిక పరీక్షలపై అవగాహన లోపించడమే కేసుల పెరుగుదలకు ముఖ్య కారణంగా వైద్య బృందాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ మహిళల కోసం ప్రత్యేక స్క్రీనింగ్ వాహనాలను మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని భావిస్తోంది. ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచనలో ఉంది.

### నిర్లక్ష్యంతోనే..

ప్రజల్లో సాధారణంగా కనిపించే లక్షణాలను నిర్లక్ష్యం చేయడం, ప్రమాదకర అలవాట్లను విడనాడకపోవడం, జీవనశైలి మార్పులు, కాలుష్యం, తక్కువ ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలు కూడా ఈ వ్యాధి పెరుగుదలకు కారణమవుతున్నాయన్న అభిప్రాయం వైద్యుల్లో వ్యక్తమవుతోంది. జిల్లాలో చిన్న చిన్న గ్రామాల నుం చి పెద్ద పట్టణాల వరకు, సామాన్య కార్మికుల నుంచి ఉద్యోగస్తుల వరకు ఎవరినీ విడిచిపెట్టకుండా ఈ వ్యాధి పట్టు విస్తరిస్తోందని ఆరోగ్య శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### నోటి కేన్సర్ కేసులు అధికం

జిల్లాలో గుర్తించిన కేన్సర్ కేసుల్లో అత్యధికంగా నోటి కేన్సర్ ఉండటం వాస్తవానికి ఆశ్చర్యకరమే కాక భయంకర విషయం కూడా. మొత్తం 5,802 కేసుల్లో 2,873 మందికి నోటి క్యాన్సర్ ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. గుట్కా, ఖైనీ, జర్దా, పొగాకు నమలడం, పొగ త్రాగడం వంటి అలవాట్లే దీనికి ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. ప్రత్యేకించి యువతలో గుట్కా, పాన్ మసాలా వినియోగం పెరిగిపోవడం వల్ల ఈ కేసులు కూడా పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో అవగాహన లేకపోవడం, నోటి పరిశుభ్రత లోపించడం, చిన్న పుండ్లను కూడా పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదాన్ని మరింత పెంచుతున్నాయి. స్థానిక ఆరోగ్య విభాగం ఇప్పటికే మండలాల వారీగా ప్ర త్యేక బృందాలను పంపించి అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి చర్యలు ప్రారంభించింది. నోటి కేన్సర్ ఎక్కువగా ముందస్తు హెచ్చరికలే ఇస్తుందని, కానీ ప్రజలు వాటిని పట్టించుకోరని వైద్యులు అంటున్నారు.




---

### బ్రిటన్ ఎగువ సభ సభ్యుడిగా

## ఉదయ్ నాగరాజు

- తెలంగాణ వాసి ఎన్నికపై కేటీఆర్ హర్షం
- సోషల్ మీడియా వేదికగా ఉదయ్‌కు శుభాకాంక్షలు



**హైదరాబాద్,**
బ్రిటన్ ఎగువ సభ (హౌస్ ఆఫ్ లార్డ్స్) సభ్యుడిగా ఎంపికైన ప్రవాస భారతీయుడు ఉదయ్ నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ఆయన ప్రస్థానాన్ని కొనియాడారు. ఇంగ్లండ్ రాజు చేతుల మీదుగా హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా నామినేట్ అయినందుకు ఉదయ్ నాగరాజు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. యూకేలో పబ్లిక్ ఆఫీస్ కోసం పోటీ చేయడం దగ్గరి నుంచి మొదలుకొని.. నేడు ఈ అరుదైన గౌరవం దక్కించుకోవడం వరకు ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కొత్త బాధ్యతల్లో మీకు అంతా మంచే జరగాలని, మరిన్ని విజయాలు సాధించాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

### నాగరాజుది సిద్ధిపేట జిల్లా ..

ఉదయ్ నాగరాజు స్వస్థలం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం శనిగరం. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో హనుమంత రావునిర్మలాదేవి దంపతులకు జన్మించారు. ఆయన వరంగల్, హైదరాబాద్‌లో చదువుకున్నారు. బ్రిటన్‌లోని ప్రముఖ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ చేశారు. ఆయన ఏఐ ప్రభావాన్ని ముందే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ పేరుతో థింక్ ట్యాంక్‌ని నెలకొల్పారు. అలాగే, అంతర్జాతీయ స్థాయిలో వక్తిగా పేరుపొందారు. ఇక హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు సభ్యులను ప్రధాని సలహా మేరకు ఇంగ్లండ్ రాజు నామినేట్ చేస్తుంటారు. రాజకీయ పార్టీలు, స్వతంత్ర కమిటీ, ప్రజల నుంచి సైతం నామినేషన్లు వస్తుంటాయి. నైపుణ్యం, అనుభవం, దేశానికి చేసిన సేవ ఆధారంగా హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి ఎంపిక చేస్తారు. బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ పని చట్టాలను రూపొందించడం, ప్రభుత్వాన్ని పర్యవేక్షించడం, తదితర అంశాలపై చర్చించడం వంటి విధులు నిర్వహిస్తుంది.

---

## చంద్రబాబుకు మోదీ ప్రశంసలు

- పరిపాలన బాగుందని కితాబు
- తెలంగాణ , ఏపీ ఎంపీలతో ప్రధాని అల్పాహారం
- బీజేపీ ఎంపీలకు మోదీ చురకలు
- తెలంగాణలో కమలం వాయిస్ వినబడటం లేదని క్లాస్
- సోషల్ మీడియాను వినియోగించుకోవాలని హితవు



**న్యూ ఢిల్లీ,** :ఏపీలో పాలనపై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలన భేష్ అంటూ కితాబిచ్చారు. ఏపీ, తెలంగాణ ఎన్డీయే ఎంపీలతో కలిసి గురువారం ప్రధాని అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీలో చంద్రబాబు పాలన చాలా బావుందని ప్రశంసించారు. పెట్టుబడులు కూడా ఏపీకి ఎక్కువగా వస్తున్నాయని వెల్లడించారు. అయితే.. ఏపీలో పాలనను పొగడ్తలతో ముంచెత్తిన ప్రధాని తెలంగాణ బీజేపీ ఎంపీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో సరైన ప్రతిపక్ష పాత్ర పోషించలేకపోతున్నారని ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలని తెలంగాణ ఎంపీలకు ప్రధాని మోదీ హితవుపలికారు.

---



# ప్రశాంతంగా పంచాయతీ!

## ముగిసిన తొలి విడత పోలింగ్

- స్వల్ప ఘటనలు మినహా అంతా సజావుగానే
- ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు పోటెత్తిన ఓటర్లు
- తొలి విడతలో 80 శాతానికి పైగా ఓటింగ్
- మరికొద్దిసేపట్లో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- ఎంపిక చేసిన కేంద్రాల్లో కొనసాగుతున్న బ్యాలెట్ల లెక్కింపు
- తొలిదశలో 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్

**హైదరాబాద్,** :తెలంగాణలో పంచాయితీ ఎన్నికల తొలి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చిన్న చిన్న ఘటనలు మినహా పోలింగ్ సజావుగా ఎన్నికలు జరిగినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు ప్రకటిం చారు. గురువారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఓటర్లు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు.. గ్రామీణులు ఉత్సా హంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానా లకు పోలింగ్ జరిగింది. కొన్ని చోట్ల చెదురుమదురు ఘటనలు మినహా మిగిలిన అన్నీ చోట్ల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాం టి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసులను మోహరించారు. మరో వైపురాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు పోలిం గ్ సరళిని నిశితంగా పరిశీలించారు. వెబ్ కా స్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని అబ్జర్వ్ చేశారు . అత్యధికంగా వరంగల్, అత్యల్పంగా ఆదిలాబా ద్ జిల్లాలో పోలింగ్ పర్సంటేజ్ నమోదైనట్లు సమాచారం.

### ఓట్ల లెక్కింపు ప్రారంభం

ఇక ఎన్నికల ఓట్ల లెక్కింపు ఎంపిక చేసిన కేంద్రాల్లో ప్రారంభమైంది. ముందుగా సర్పంచ్ బ్యాలెట్లను లెక్కిస్తున్నారు. అ అభ్యర్థి ఎన్నిక తర్వాత వార్డు సభ్యుల ఓట్లను లెక్కించనున్నారు..



### తొలి విడతలో..

తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. సుమారు 50 వేలకు మందికి పైగా తొలి విడతలో అదృష్టాన్ని పరిక్షించుకుంటున్నారు.. తొలి విడతలో మొత్తం 56 లక్షల మంది తమ ఓటును వినియోగించుకోవలసి ఉంది.. అయితే తాజా సమాచారం ప్రకారం 80 శాతానికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు

# కుప్పకూలిన రూపాయి.. చారిత్రక కనిష్టానికి భారత కరెన్సీ

**డాలర్‌తో పోలిస్తే 90.42 స్థాయికి పడిపోయిన రూపాయి**
**కార్పొరేట్ల నుంచి డాలర్లకు పెరిగిన డిమాండే ప్రధాన కారణం**
**2022 తర్వాత అత్యంత దారుణంగా పతనమైన రూపాయి**
**రూపాయి దాని స్థాయిని అదే కనుగొంటుందన్న నిర్మలా సీతారామన్**
**వచ్చే వారం ఆర్‌బీఐ 5 బిలియన్ డాలర్ల స్వాప్ ఆపరేషన్**



అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్టానికి పడిపోయింది. నిన్నటి ట్రేడింగ్‌లో రూపాయి విలువ తొలిసారిగా 90.42 స్థాయికి చేరింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించడంతో వచ్చిన సానుకూలతను దేశీయ కార్పొరేట్లు, బ్యాంకుల నుంచి డాలర్లకు వెల్లువెత్తిన డిమాండ్ తోసిపుచ్చింది. దీంతో రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. విదేశీ, ప్రైవేట్ బ్యాంకులు తమ మర్చంట్, కార్పొరేట్ చెల్లింపుల కోసం పెద్ద ఎత్తున డాలర్లను కొనుగోలు చేస్తున్నాయని ట్రేడర్లు చెబుతున్నారు. "ప్రపంచ పరిణామాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, దేశం నుంచి డాలర్ల అవుట్‌ఫ్లో ఒత్తిడి ఎక్కువగా ఉంది" అని ఓ బ్యాంకర్ రాయిటర్స్‌తో తెలిపారు. ఈ కారణంగానే రూపాయి కోలుకోలేకపోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

కాగా, 2022 తర్వాత రూపాయికి ఇది అత్యంత నిరాశాజనకమైన సంవత్సరం కానుంది. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల్లో అనిశ్చితి, భారత ఎగుమతులపై అమెరికా టారిఫ్‌లు వంటి అంశాలు ఈ ఏడాది రూపాయి పతనానికి కారణమయ్యాయి. వాషింగ్టన్‌తో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే రూపాయి మరింత బలహీనపడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో, మార్కెట్ వర్గాల దృష్టి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వైపు మళ్లింది. వచ్చే వారం ఆర్‌బీఐ 5 బిలియన్ డాలర్ల డాలర్-రూపీ బై/సెల్ స్వాప్ నిర్వహించనుంది. దీనివల్ల బ్యాంకింగ్ వ్యవస్థలోకి నగదు లభ్యత (లిక్విడిటీ) పెరిగి, స్వల్పకాలిక ఒత్తిడి తగ్గుతుందని భావిస్తున్నారు.

ఈ పరిణామాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. "రూపాయి దాని స్థాయిని అదే కనుగొంటుంది" అని ఆమె వ్యాఖ్యానించారు. రూపాయి బలహీనతను రాజకీయం చేయవద్దని కోరారు. గతంలో తమ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన ఆర్థిక వ్యవస్థ కారణంగా రూపాయి పతనం మరింత ఆందోళన కలిగించిందని, ప్రస్తుత ఆర్థిక

# సౌతాఫ్రికాతో ఓటమి.. కారణాలు చెప్పిన కెప్టెన్ సూర్యకుమార్!

**బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ విఫలమయ్యామన్న సూర్యకుమార్**
**బౌలింగ్‌లో ప్లాన్-బి లేకపోవడం దెబ్బతీసిందని అంగీకారం**
**టాప్ ఆర్డర్ బ్యాటర్లుగా బాధ్యత తీసుకోలేకపోయామని ఆవేదన**
**ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకెళ్తామన్న కెప్టెన్**




సౌతాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో భారత్ ఓటమి పాలైంది. ఈ ఓటమికి బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో తమ వైఫల్యమే కారణమని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అంగీకరించాడు. తమ ప్రణాళికలు విఫలమైనప్పుడు, ప్రత్యామ్నాయ వ్యూహాలు అమలు చేయడంలో వెనుకబడ్డామని స్పష్టం చేశాడు. ఈ ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుని మూడో మ్యాచ్‌లో పుంజుకుంటామని ధీమా వ్యక్తం చేశాడు.

మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ మాట్లాడుతూ.. "మేం మొదట బౌలింగ్ చేశాం. ఈ వికెట్‌పై సరైన లెంగ్త్‌లో బంతులు వేయడంలో విఫలమయ్యాం. మా ప్లాన్-ఎ పనిచేయనప్పుడు, మా వద్ద ప్లాన్-బి సిద్ధంగా లేదు. మంచు ప్రభావం ఉన్నప్పటికీ, మేం మరింత మెరుగ్గా బౌలింగ్ చేయాల్సింది. ఈ అనుభవం మాకు ఒక పాఠం" అని తెలిపాడు.

బ్యాటింగ్ గురించి మాట్లాడుతూ.. "ఛేదనలో మేం తెలివిగా ఆడలేకపోయాం. శుభ్‌మన్ గిల్, నేను జట్టుకు మంచి ఆరంభం ఇవ్వాల్సింది. ప్రతీసారి అభిషేక్ శర్మపైనే ఆధారపడలేం. శుభ్‌మన్ తొలి బంతికే ఔటయ్యాక, నేను మరింత బాధ్యతగా ఆడి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాల్సింది. కానీ అలా జరగలేదు" అని సూర్యకుమార్ తన వైఫల్యాన్ని ఒప్పుకున్నాడు.

అక్షర్ పటేల్‌ను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై కూడా సూర్య స్పందించాడు. "గత మ్యాచ్‌లో అక్షర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఆ ఫామ్‌ను కొనసాగిస్తాడనే నమ్మకంతోనే అతడికి ప్రమోషన్ ఇచ్చాం. కానీ దురదృష్టవశాత్తు ఆ వ్యూహం ఫలించలేదు" అని వివరించాడు. ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ (62) మినహా మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది.





# ఫంకీ పైనే ఆశలు

## గ్లామర్ షోతో లోహర్ అదుర్స్

డ్రాగన్ సినిమాతో యూత్ ఆడియన్స్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది కయదు లోహర్. అమ్మడు తెలుగులో శ్రీ విష్ణుతో అల్లూరి సినిమా చేసింది. ఆ టైంలో అసలు మన ఆడియన్స్ ఆమెను గుర్తించలేదు కానీ ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ హిట్ అవ్వడంతో కయదుకి తెలుగులో సూపర్ పాపులారిటీ వచ్చింది. వెంటనే అమ్మడికి విశ్వక్ సేన్ ఫంకీ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. అనుదీప్ కెవి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఫంకీ సినిమాలో కయదు లోహర్ గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు. ఐతే కయదు లోహర్ ఫంకీ తర్వాత నెక్స్ట్ టాలీవుడ్ మూవీ ఏదన్నది ఇంకా క్లారిటీ రాలేదు. అసలైతే రవితేజతో ఒక సినిమా చేస్తుందన్న టాక్ వచ్చింది. కానీ అందులో నిజం లేదని తేలింది. రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తిలో కయదు నటిస్తుందని అన్నారు కానీ ఆ మూవీలో కయదు లోహర్ ప్లేస్ కాలేదు. ఫంకీ పాప ఆ సినిమా రిలీజ్ తర్వాత నెక్స్ట్ ఆఫర్ ఎంచుకోవాలని చూస్తుందో ఏమో కానీ విశ్వక్ సినిమా ఒక్కటి మాత్రమే తెలుగులో చేస్తుంది కయదు లోహర్. ఐతే ఆడియన్స్ లో ఆమెకున్న హాట్ ఇమేజ్ కి తెలుగులో ఎలా లేదన్నా ఒక ఐదారు సినిమాలు వెంట వెంటనే పడేలా ఉన్నాయి. ఐతే ఫంకీ హిట్ పడితే ఆ ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు. ఫంకీలో కూడా కయదు తన గ్లామర్ షోతో ఆడియన్స్ ని బుట్టలో వేసే ప్రయత్నాలు చేస్తుందని తెలుస్తుంది. ఫంకీ హిట్ పడితే మాత్రం తెలుగులో కయదు బిజీ అయ్యే ఛాన్స్ కచ్చితంగా ఉంది.




# అందాల ఐశ్వర్యం

## ఫొటో షూట్‌లతో మెస్మరిజం

సౌత్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే గుర్తింపు తెచ్చుకుంటున్న ముద్దుగుమ్మ. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన స్పై సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. అందం, అభినయం ఉన్నా అదృష్టం కలిసిరాని అందాల ముద్దుగుమ్మ. చేసిన ఒక్క సినిమా అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అయినా క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఇప్పుడు అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ఈ అమ్మడు నెట్టింట అందాల అరాచకం సృష్టిస్తోంది. రోజూ గ్లామర్ ఫోజులతో మాయ చేస్తుంది. ఐశ్వర్యా మీనన్ ప్రధానంగా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఐశ్వర్యా తన నటనా జీవితాన్ని 2012లో కన్నడ చిత్రం దాసవాళాతో మొదలుపెట్టింది. అయితే, ఆమెకు గుర్తింపు తెచ్చిన చిత్రం 2013లో విడుదలైన తమిళ చిత్రం తమిళ్‌పడం 2.0. తెలుగులో ఈ ముద్దుగుమ్మ నా రాఖీ కథ అనే సినిమాతో కెరీర్ మొదలుపెట్టింది.
ఈ ముద్దుగుమ్మ నటనతో విభిన్న పాత్రల్లో నటించి, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తమిళ్‌పడం 2.0లో ఆమె నటన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిన్నదానికి క్రేజీ సినిమా ఆఫర్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. ఈ ముద్దుగుమ్మ నటనతో విభిన్న పాత్రల్లో నటించి, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తమిళ్‌పడం 2.0లో ఆమె నటన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిన్నదానికి క్రేజీ సినిమా ఆఫర్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. ప్రస్తుతం ఆమె తమిళం, తెలుగు చిత్రాల్లో కొన్ని కొత్త ప్రాజెక్టులపై పనిచేస్తుంది. ఈ చిన్నదాని అందానికి కుర్రకారు ఫిదా అవుతున్నారు.



# శ్రీలీల గ్లామర్ షో

యంగ్ సెన్సేషనల్ బ్యూటీ శ్రీలీల వణికించే చలిలో కూడా తన అందంతో.. లేత సోయగాలతో చెమటలు పట్టిస్తోంది.. శ్రీలీలకు సంబంధించిన తాజా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో చాలామంది నెటిజన్లు హాట్ కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా శ్రీలీల తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని ఫోటోలకు విభిన్నమైన ఫోజులిచ్చింది. శ్రీలీల హాట్ ఫోజులకు చాలా మంది నెటిజన్లు ఫైర్ ఏమోజీస్ ని షేర్ చేస్తున్నారు. ఆ ఫోటోలలో శ్రీలీల అందం తళుక్కున మెరుస్తోంది. క్యూట్ స్మైల్ తో.. కట్టిపడేసే అందంతో శ్రీలీల తన అభిమానులను మెస్మరైజ్ చేస్తోంది తాజా ఫోటోలలో శ్రీలీల అందం చూసిన చాలామంది నెటిజెన్లు వణికే చలిలో కూడా చెమ టలు పట్టిస్తున్నావ్.. మరీ ఇంత అందాన్ని తట్టుకోలేకపోతున్నాం.. శీతాకాలంలో కూడా చెమటలు పడుతున్నాయి అంటే అది శ్రీలీల అందం మహిమే అంటూ వైరల్ కామెంట్స్ పెడుతున్నారు.. అలా శ్రీలీల ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో స్టైలిష్ డ్రెస్సులు వేసుకుంటూ ట్రెండీ ఫోజులిస్తూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నిలు స్తోంది. అలా తాజా ఫొటోలు శ్రీలీల అభిమానులను అలరిస్తున్నాయి. ఈ ఫోటో లకు "నా అట్లాస్ ఈ రాత్రికి డల్లాస్ ని ఎంచుకుంది" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది.

# మత్తు మత్తుగా దేవయాని

సేవ్ ద టైగర్స్ లో హై ప్రొఫైల్ ఫెమినిస్ట్ లాయర్ గా నటించి ఆకట్టుకుంది అందాల భామ దేవయాని శర్మ. ఈ వెబ్ సిరీస్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందు కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించి మెప్పించింది. ఆకాష్ పూరి, కేతిక శర్మ నటించిన రొమాంటిక్ సినిమాలో ఆకాష్ ఫ్రెండ్ గా కనిపించింది. అలాగే మహివి రాఘవ్ దర్శకత్వంలో వచ్చిన సైతాన్ అనే వెబ్ సిరీస్ లో బోల్డ్ పాత్రలో నటించింది దేవయాని శర్మ. 2020లో భానుమతి రామకృష్ణ సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది దేవియాని. ఆ సినిమా పెద్దగా ఆకట్టుకోకపోయినా ఈ అమ్మడు అందరి దృష్టి ఆకర్షించింది. ఆ తర్వాత రొమాంటిక్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. సైతాన్ వెబ్ సిరీస్ లో దేవయాని చేసిన క్యారెక్టర్ రఫ్ అండ్ బోల్డ్ గా ఉంటుంది. కానీ ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఓ రేంజ్ లో నటించి ఆకట్టుకుంది. దాంతో ఇప్పుడు ఈ అమ్మడికి మంచి ఆఫర్స్ వస్తున్నాయి. ఇక ఈ చిన్నదాని సోషల్ మీడియా చూస్తే షేక్ అవ్వాల్సిందే. అందాల ఆరబోతతో అదరగొడుతోంది దేవయాని శర్మ. మత్తెక్కించే ఫోజులతో ఫొటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా కొన్ని ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుంది ఈ హాట్ బ్యూటీ. కుర్రాళ్ళు ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com